## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 94 | శుక్రవారం, నవంబర్ 2, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## జూన్‌కల్లా సీఎం మార్పు..

**రేవంత్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం దించేస్తుంది**
**సీఎంగా ఉత్తమ్ లేదా భట్టికి అవకాశం**
**రేవంత్ కాంగ్రెస్‌ను చీలిస్తే బీఆర్ఎస్‌దే పవర్**
**బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్, నవంబరు 1 : వచ్చే ఏడాది జూన్‌కల్లా కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపేస్తుందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన స్థానంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేదా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీఎం పదవి

(మిగతా 2వ పేజీలో)

## భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర



**ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యం: కేటీఆర్**
**ఇప్పుడు జరుగుతున్న నష్టం నుంచి తెలంగాణ కోలుకోవడం కష్టమే**
**రాజకీయాల్లోకి కుటుంబాలను లాగడం అత్యంత నీచం**
**త్వరలో పార్టీ సోషల్ మీడియా బృందంతో సమావేశం**
**కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో మార్గదర్శనం చేస్తున్నారు**
**పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం**
**చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న పోలీసులను వదిలిపెట్టబోమని వ్యాఖ్య**
**కొత్త సంవత్సరంలో కేసీఆర్ జనంలోకి వస్తారని వెల్లడి**

హైదరాబాద్: పార్టీ కార్యకర్తల కోరిక మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రకటించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా తన పాదయాత్ర ఉంటుందని చెప్పారు. రాజకీయాల్లోకి కుటుంబ సభ్యులను లాగడం అత్యంత నీచమన్నారు. తన కుటుంబాన్ని రాజకీయాల్లోకి లాగుతున్న సీఎం రేవంత్, ఆయన వందిమాగధులపై ప్రజల మద్దతుతో పోరాటం చేస్తానని పేర్కొన్నారు. గురువారం సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో 'ఆస్క్ కేటీఆర్'పేరిట నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు కేటీఆర్ సమాధానాలు ఇచ్చారు. ఆయా అంశాలు కేటీఆర్ మాటల్లోనే..


**ఈ నష్టం నుంచి కోలుకోవడం కష్టమే..**

"తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన ఒక శాపంగా మారింది. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం లేదు. సర్కారు వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకు కాంగ్రెస్ ప్రారంభించిన రాజకీయ వేధింపులకు భయపడేది లేదు. కాంగ్రెస్ పాలన ఢిల్లీ నుంచి, ఢిల్లీ కోసమే అన్నట్టుగా తయారైంది. రాష్ట్రం నుంచి పెట్టుబడులు కూడా వెనక్కి మళ్లుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న నష్టం నుంచి తెలంగాణ కోలుకోవడం కష్టమే. భవిష్యత్తులో అధికారంలోకి వచ్చే పార్టీకి తెలంగాణను ముందుకు తీసుకెళ్లడం అతిపెద్ద సవాల్‌గా మారుతుంది.

**రాజకీయాల్లోకి కుటుంబాలను లాగడం నీచం**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదు. సుమారు రెండు దశాబ్దాల రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురయ్యాను. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో అర్థం కాదు. రేవంత్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నీచ రాజకీయ సంస్కృతి అత్యంత హీనదశకు చేరుకుంది. కాంగ్రెస్‌ను ఐదేళ్ల కోసం ప్రజలు

(మిగతా 2వ పేజీలో)



## 3 నెలల్లో ఎప్పుడైనా పింఛన్ తీసుకోవచ్చు

**64 లక్షల మందికి 2,400 కోట్ల చెల్లింపు: చంద్రబాబు**
**లబ్ధిదారు ఝాన్సీకి పింఛను అందజేత**
**రూ.2 లక్షల ఆర్థిక సాయం కూడా..**

శ్రీకాకుళం, నవంబరు 1 : ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మొదటి నెల, రెండోనెలా తీసుకోకున్నా.. మూడో మాసంలో స్వేచ్ఛగా తీసుకోవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మొన్ననే ఆదేశాలు ఇచ్చానని.. ఎవరైనా ఇవ్వకుంటే నిలదీయాలని లబ్ధిదారులకు పిలుపిచ్చారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా ఈదుపురంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి గౌరవంగా పింఛన్ అందించాలని.. ఎవరైనా ఇంటి వద్ద కాకుండా ఆఫీసు వద్ద ఇస్తే వారి భరతం పడతానని హెచ్చరించారు. ఈ ఒక్క రోజులోనే 80 శాతం పింఛన్ల పంపిణీ జరిగిందన్నారు. కాగా, ఒంటరి మహిళ బలిజేపల్లి ఝాన్సీ ఇంటికి

(మిగతా 2వ పేజీలో)

## 14 ఏళ్ల కిందట వెలిగించిన దీపం ఫలితం
## నేడు కనిపించింది: పవన్ కల్యాణ్

**ఏలూరు జిల్లా ఐఎస్ జగన్నాథపురం గ్రామంలో దీపం-2 సభ**
**ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన పవన్ కల్యాణ్**
**2009 ఎన్నికలు అయిపోయాక అగమ్యగోచరంగా మారిందని వెల్లడి**



ఏలూరు జిల్లా ఐఎస్ జగన్నాథపురం గ్రామంలో దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2009 ఎన్నికలు అయిపోయాక తన జీవితం అగమ్యగోచరంగా అనిపించిందని, ఏంచేయాలో తెలియలేదని వ్యాఖ్యానించారు. అప్పుడు ఐఎస్ జగన్నాథపురం గ్రామానికే వచ్చానని, ఇక్కడి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చి స్వామివారిని వేడుకున్నానని పవన్ వెల్లడించారు. తండ్రీ... నాకు ప్రజల కోసం పనిచేసే శక్తిని ప్రసాదించమని స్వామివారిని ప్రార్థించానని తెలిపారు. కానీ స్వామి తనకు 14 ఏళ్ల పరీక్ష పెట్టాడని... మొదటి ఎన్నికల్లో ఓడిపోయామని తెలిపారు. దాంతో

(మిగతా 2వ పేజీలో)



## పెట్టుబడులే లక్ష్యంగా!

**దిగ్గజ కంపెనీల అధినేతలతో మంత్రి లోకేశ్ చర్చలు**

**వారం రోజులు అమెరికాలో పర్యటన**
**రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలపై పారిశ్రామికవేత్తలకు ప్రజెంటేషన్లు**
**మైక్రోసాఫ్ట్ సత్య నాదెళ్ల, 'రియల్' పెరోట్‌తో విస్తృత చర్చలు**
**విశాఖలో క్లౌడ్ డేటా సెంటర్ కోసం గూగుల్ అధినేతలతో సమావేశం**
**నేటి ఉదయం స్వదేశానికి తిరుగుపయనం**

గత ఐదేళ్లలో పెట్టుబడులు, పరిశ్రమల ఊసే లేని నవ్యాంధ్రకు పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర మంత్రి లోకేశ్ అమెరికాలో పర్యటించారు. ప్రముఖ దిగ్గజ కంపెనీల అధిపతులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలున్నాయో వివరించారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్ కార్లు, రియల్ ఎస్టేట్ రంగంలోని ప్రముఖులతో సంప్రదింపులు జరిపి.. అమరావతి మొదలుకొని ఉత్తరాంధ్ర, గోదావరి, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే వివిధ రంగాల్లో అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఇచ్చారు. ఆయన పర్యటనలో సీఎంవో సంయుక్త కార్యదర్శి కార్తికేయ మిశ్రా కూడా పాల్గొన్నారు. గత నెల 25వ తేదీన హైదరాబాద్ నుంచి అమెరికా వెళ్లిన లోకేశ్.. మర్నాటి నుంచి వరుసగా వారం రోజులపాటు అనేక సంస్థల సీఈవోలు, అధినేతలతో సమావేశమయ్యారు. శుక్రవారం అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణతో తన పర్యటనను ముగించుకున్న ఆయన.. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 8 గంటలకు స్వదేశానికి బయల్దేరతారు. ఆదివారంకల్లా హైదరాబాద్ చేరుకుంటారని

(మిగతా 2వ పేజీలో)


## బడ్జెట్‌లోనే హామీలివ్వండి



**ఐదు, ఆరు, పది అంటూ గ్యారెంటీలను ప్రకటించొద్దు**
**అమలులో విఫలమైతే ప్రభుత్వానికి చెడ్డ పేరు**
**ప్రజల్లో విశ్వాసం కోల్పోతాం: కాంగ్రెస్ చీఫ్ ఖర్గే**
**ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల నేతలకు సూచన**
**'ఉచిత బస్సు'పై పునరాలోచన: డీకే శివకుమార్**
**తన ప్రకటనను వక్రీకరించారని తర్వాత వ్యాఖ్య**

## దేశంలో అస్థిరతకు యత్నాలు!

**బాహ్య, అంతర్గత శక్తుల ఎత్తులు..**
**సరిహద్దులపై రాజీ ప్రసక్తే లేదు**
**అంగుళం భూమి కూడా వదులుకోం: ప్రధాని**
**సర్ క్రీక్ వద్ద జవాన్లతో దీపావళి వేడుకలు**



# బడ్జెట్‌లోనే హామీలివ్వండి

**ఐదు, ఆరు, పది అంటూ గ్యారెంటీలను ప్రకటించొద్దు**

**అమలులో విఫలమైతే ప్రభుత్వానికి చెడ్డ పేరు**

**ప్రజల్లో విశ్వాసం కోల్పోతాం: కాంగ్రెస్ చీఫ్ ఖర్గే**

**ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల నేతలకు సూచన**

**'ఉచిత బస్సు'పై పునరాలోచన: డీకే శివకుమార్**

**తన ప్రకటనను వక్రీకరించారని తర్వాత వ్యాఖ్య**



న్యూఢిల్లీ, నవంబరు 1: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటిస్తున్న హామీలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయా రాష్ట్రాల బడ్జెట్‌ను పరిగణనలోకి తీసుకోకుండా హామీలు ప్రకటించవద్దని త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న మహారాష్ట్ర, ఝార?ండ్ కాంగ్రెస్ నేతలకు సూచించారు. బడ్జెట్ పరిధిలోనే గ్యారెంటీలు ఇవ్వాలని తెలిపారు. శుక్రవారం ఖర్గే మీడియాతో మాట్లాడారు. 'త్వరలో ఎన్నికలు జరగనున్న మహారాష్ట్రలో అయిదు, ఆరు, పది, ఇరవై వంటి గ్యారెంటీలు ప్రకటించవద్దని ఆ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు సూచించాను. మీ రాష్ట్ర బడ్జెట్‌లో సరిపోయే హామీలే ఇవ్వండి. లేకుంటే రాష్ట్రం దివాలా తీసే పరిస్థితులు వస్తాయి. ప్రణాళిక రహిత విధానం ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుంది. రోడ్లు వేయడానికి కూడా నిధులు లేకపోతే అందరూ మీకు వ్యతిరేకంగా మారిపోతారు. వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైతే ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడమే కాకుండా భావితరాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది' అని ఖర్గే హెచ్చరించారు. మహిళలకు ఉచిత బస్సు సేవలు అందించే శక్తి పథకాన్ని పునఃసమీక్షిస్తామని కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఖర్గే ఈ సూచనలు చేశారు. కాగా, 'ఒకే దేశం– ఒకే ఎన్నిక'పై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను ఖర్గే తోసిపుచ్చారు. పార్లమెంట్‌లో ఏకాభిప్రాయం లేకుండా ఒకేసారి ఎన్నికల నిర్వహణ అసాధ్యమని తెలిపారు. 'ప్రధాని ఏం చెప్పారో అది చేయరు. ఎందుకంటే ఈ బిల్లు పార్లమెంటుకు వచ్చినప్పుడు అందరి అభిప్రాయాలు తీసుకోవాల్సి. ఉంటుంది. అప్పుడే అది సాధ్యం. కానీ అది జరిగే పని కాదు. జమిలి ఎన్నికలు అసాధ్యం' అని ఖర్గే పేర్కొన్నారు. కాగా, మోదీ మోసాలకు పాల్పడి ఎన్నికల్లో గెలుస్తున్నారని ఖర్గే ఆరోపించారు. ఈవీఎంల ప్రామాణికతను ఆయన ప్రశ్నించారు. 'మోదీ ఏ ఎన్నికల్లోనూ గెలవలేదు. అంతా మోసమే. ప్రతిసారీ పది వేల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడమో లేదా 10వేల నుంచి 20వేల మంది పేర్లు కొత్తగా చేర్చడమో చేస్తున్నారు. అయితే ఈ నిజాన్ని ఎలా నిరూపించాలనేదే ప్రశ్న' అని ఖర్గే పేర్కొన్నారు.

**కాంగ్రెస్ బూటకపుహామీలతో జాగ్రత్త: మోదీ**

బడ్జెట్ పరిధిలోనే గ్యారెంటీలు ప్రకటించాలంటూ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. 'బూటకపు వాగ్దానాలు చేయడం సులభమే. వాటిని అమలు చేయడం ఎంత కష్టమో, అసాధ్యమో కాంగ్రెస్ గుర్తిస్తోంది' అంటూ ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాదని తెలిసినా ప్రచారంలో హామీలతో ఊదరగొట్టారని, ఇప్పుడేమో ప్రజల ముందు వారి బండారం ఘోరంగా బట్టబయలైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటకల్లో అభివృద్ధి కుంటుపడిందని, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ బూటకపు వాగ్దానాల సంస్కృతితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోదీ సూచించారు.

**మోదీ ట్వీట్లపై ఖర్గే కన్నెర్ర**


ప్రధాని మోదీ విమర్శలపై ఖర్గే కన్నెర్ర చేశారు. బీజేపీ అంటేనే మోసపూరిత హామీలిచ్చే పార్టీ అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ధరల పెరుగుదలకు అడ్డుకట్టే లేకుండా పోయిందని, మంచి రోజుల సంగతి ఏమైందని, వికసిత్ భారత్ ఎక్కడ అంటూ ఆయన మోదీకి వరుస ప్రశ్నలు సంధించారు. మోదీఇచ్చే గ్యారంటీ అనేది 140 కోట్ల మంది భారతీయులపై వేసిన క్రూరమైన జోక్ అని ఖర్గే మండిపడ్డారు. ఇతరులపై వేలుపెట్టి చూపేముందు మోదీ దీన్ని గుర్తించుకోవాలని సుచించారు.

# దేశంలో అస్థిరతకు యత్నాలు!

**బాహ్య, అంతర్గత శక్తుల ఎత్తులు..**
**సరిహద్దులపై రాజీ ప్రసక్తే లేదు**

**అంగుళం భూమి**
**కూడా వదులుకోం: ప్రధాని**

**సర్ క్రీక్ వద్ద జవాన్లతో దీపావళి వేడుకలు**



భుజ్, నవంబరు 1: భారత్ నానాటికీ శక్తిమంతంగా ఎదుగుతుండడం.. ఐకమత్య భావన పెరుగుతుండడం దేశ శత్రువులకు కంటగింపుగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. అందుకే దేశంలో అస్థిరత, అరాచకం సృష్టించేందుకు బాహ్య, అంతర్గత శత్రువులు పన్నాగాలు పన్నుతున్నారని విమర్శించారు. ఖలిస్థానీ ఉగ్రవాదుల విషయంలో కెనడా–భారత్ దౌత్య సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా దీపావళి నాడు ఆయన జవాన్లతో గడిపారు. గుజరాత్‌లోని రణ్ ఆఫ్ కచ్ జిల్లాలోని సర్ క్రీక్ లైన్ వద్ద త్రివిధ దళాలు, బీఎస్‌ఎఫ్ సిబ్బందితో సంభాషించారు. అలాగే సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా నర్మద జిల్లాలో ఏకతా విగ్రహం వద్ద నివాళులు అర్పించి.. అక్కడకు వచ్చిన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. దేశ సరిహద్దులపై రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. అంగుళం భూమిని కూడా వదులుకునేది లేదన్నారు. 'సర్ క్రీక్ ప్రాంతాన్ని యుద్ధరంగంగా మలిచేందుకు గతంలో ప్రయత్నాలు జరిగాయి. మన శత్రువు ఎంతో కాలంగా దీనిపై కన్నేసింది. దౌత్యం పేరిట కబళించాలని చూసింది. కానీ నాడు గుజరాత్ సీఎంగా ఉన్న నేను ఆ కుయుక్తులపై గళమెత్తాను. మీరంతా (సైనికులు) రక్షణ కవచంలా నిలిచినందున మాకెలాంటి ఆందోళనా లేదు. ఇది మన శత్రువుకు కూడా తెలుసు' అని మోదీ పేర్కొన్నారు. అయితే దేశం లోపల, వెలుపల కొన్ని శక్తులు, వికృత మనస్తత్వాలు కలిగినవారు.. వక్రీకరించిన ఆలోచనలతో ఉన్నవారు.. అరాచకం, అస్థిరతల సృష్టికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అర్బన్ నక్సల్స్ దేశాన్ని చీల్చాలని చూస్తున్నారని.. వారితో ఎవరెవరికి బంధం ఉందో గుర్తించాలని ప్రజలకు పిలుపిచ్చారు. ఇక కచ్ ప్రాంతంలో పర్యాటక రంగానికి అధిక అవకాశాలు ఉన్నాయన్నారు.

## నేడో, రేపో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు?

హైదరాబాద్: బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చింది. రెండుమూడురోజుల్లో మూడు స్థానాలకు అభ్యర్థులను పార్టీ అధిష్టానం ఖరారు చేయనుంది. ఒక్కో స్థానానికి మూడేసి పేర్లతో జాబితాను రూపొందించి ఢిల్లీలోని జాతీయ ఎన్నికల కమిటీకి పంపించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రులు, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలు వచ్చే ఏడాది మార్చి 29తో ఖాళీ కానున్నాయి. రాష్ట్రంలో బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉండగా, వారిలో నలుగురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పరిధిలోనే గెలిచారు. దీంతో ఈ జిల్లాల పరిధిలోని ఒక టీచర్, ఒక గ్రాడ్యుయేట్ స్థానాలను కచ్చితంగా గెలవాలని రాష్ట్ర నాయకత్వం పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో బలమైన ఎమ్మెల్సీ అభ్యర్థులను నిలిపేలా చేస్తున్న కసరత్తు పూర్తి అయినట్టు పార్టీవర్గాల సమాచారం. శని, ఆదివారాల్లో ఈ మూడు స్థానాలకు ముగ్గురు చొప్పున అభ్యర్థులను (తొమ్మిది మందితో) ప్రతిపాదిస్తూ కేంద్ర ఎన్నికల కమిటీకి జాబితా పంపించనున్నారు. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల పరిధిలోని ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాల్లో నేతలు టికెట్ కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. పార్టీకి అంతగా బలం లేదని భావిస్తున్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి కూడా పలువురు టికెట్ ఆశిస్తున్నారు. ఇటీవల జరిగిన భేటీలో అభ్యర్థుల పేర్లపై ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, ఎన్నికలు జరగబోయే ఆయాజిల్లాల పార్టీ అధ్యక్షుల నుంచి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సంస్థాగత ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ తివారీ అభిప్రాయాలు సేకరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కాసం వెంకటేశ్వర్లు, ప్రదీప్‌కుమార్‌లతో ఓ ప్రత్యేక కమిటీని బీజేపీ రాష్ట్ర నాయకత్వం నియమించింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీకి పార్టీనేతలతోపాటు, తటస్తులు కూడా టికెట్ ఆశిస్తున్నట్టు సమాచారం.

# తప్పుడు సమాచారమిస్తే క్రిమినల్ చర్యలు

**బీసీ ఏ, ఈలోకి చేర్చాలంటూకొన్ని కులాల వినతులు**

**బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్**



కరీంనగర్: బీసీలు కాకున్నా కులగణన సర్వేలో బీసీలుగా నమోదు చేసుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్లు ఖరారు చేసే అంశంపై శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా వేదికగా బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ సమగ్ర వివరాలు సేకరించనున్న నేపథ్యంలో భవిష్యత్‌లో ఇవే కీలకమని, దీని ఆధారంగానే రిజర్వేషన్లు, పథకాలు ఉంటాయని వివరించారు. కులాల వారీగా సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుసుకునేందుకు కలెక్టర్లకు బహిరంగ విచారణ చక్కటి అవకాశమని, 13 వరకు జరిగే కార్యక్రమాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు పాల్గొనాలని సూచించారు. కొన్ని కులాలు డీ నుంచి ఏ కు మార్చాలని, మరికొన్ని కులాలు బీసీ ఏ నుంచి ఎస్టీకి, బీసీ బీ నుంచి ఈకి రిజర్వేషన్లు మార్చాలని నివేదించారని, వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీసీ కమిషన్ సభ్యులు రంగు బాలలక్ష్మి, తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాశ్, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు పమేలా సత్పతి, సత్యప్రకాశ్, కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. బీసీ కమిషన్ బహిరంగ విచారణ రసాభాసగా మారింది. వివిధ బీసీ కుల సంఘాలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ వినతిపత్రాలు సమర్పించగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, సంజయ్‌కుమార్ బీసీ కమిషన్‌కు వినతిపత్రమిస్తూ కమిషన్ విచారణపై అనుమానాలు వ్యక్తం చేశారు. బిహార్, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రొసీజర్ ల్యాప్స్ పేరుతో కోర్టు కొట్టివేసిందని, తెలంగాణలో కేవలం కాలయాపన కోసమే విచారణ, సర్వేలు చేస్తుందని దుయ్యబట్టారు. సర్వే కోర్టులో నిలబడుతుందా.. ఏ రకంగా నిలబడుతుందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. తన అభిప్రాయం చెప్పేందుకు కమిషన్ అనుమతించకపోవడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆక్షేపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక్కరూ రాకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల తీరును కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి బీసీలకు ఏం చేశారని, రిజర్వేషన్ల అమలులో ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించారు. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## జూన్‌కల్లా సీఎం మార్పు..

దక్కవచ్చున్నారు. ఎవరిని నియమించాలన్నదానిపై పార్టీ అధిష్ఠానం కసరత్తు చేస్తోందని, ఇప్పటికే దీనిపై ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కమిటీ, అంత ర్గతంగా సమీక్ష నిర్వహిస్తోందన్నారు. శుక్రవారం మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెసలోని ఒకవర్గం రేవంత్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో లాబీయింగ్ చేస్తోందని చెప్పారు. మంత్రులు, సీనియర్ నాయకుల ఫిర్యాదులను సీరియ్‌సగా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్.. రేవంత్ 7సార్లు ఢిల్లీకి వెళ్లినా అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు.

## భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర

ఎన్నుకున్నారు. ఈ సీఎం ఐదేళ్లు పదవిలో ఉంటారా లేదా అనేది చెప్పలేం. కాంగ్రెస్‌లో ఎప్పుడైనా ఎలాంటి పరిణామమైనా జరగొచ్చు.

**ఆ అధికారులను గుర్తుపెట్టుకుంటాం!**

విధులు మరిచి, చట్టవిరుద్ధంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై రెచ్చిపోతున్న పోలీస్ అధికారులను గుర్తుపెట్టుకుని.. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ అధినేతలను ప్రసన్నం చేసుకునే పనుల్లో కొందరు పోలీసు అధికారులు బిజీగా ఉండటంతో శాంతిభద్రతలు క్షీణించాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కలసి పనిచేస్తున్నాయి. ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ వంటి పార్టీలపై చర్యలకు బలమైన సంస్కరణలు అవసరం.

**కొత్త సంవత్సరంలో జనంలోకి కేసీఆర్..**

ఎన్నికల్లో ఓటమి తర్వాత సామాజిక మాధ్యమాల్లో బీఆర్‌ఎస్ మద్దతుదారులు ప్రపంచవ్యాప్తంగా బాగా యాక్టివ్‌గా మారారు. త్వరలో సోషల్ మీడియా విభాగంతో విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం. పార్టీ అధినేత కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో పార్టీకి, నాయకులకు ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేస్తున్నారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుకు సరిపడా సమయం ఇచ్చారు. నూతన సంవత్సరం తర్వాత ఆయన నుంచి మరిన్ని కార్యక్రమాలను చూస్తాం. ప్రతిపక్ష పార్టీగా నూతన నాయకత్వాన్ని తయారు చేసుకునే అవకాశం వచ్చింది. పార్టీ ఫిరాయింపులు జరిగిన పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక ఖాయం.."అని కేటీఆర్ పేర్కొన్నారు.

## 3 నెలల్లో ఎప్పుడైనా పింఛన్ తీసుకోవచ్చు

సీఎం వెళ్లారు. స్వయంగా పింఛన్ అందజేశారు. అనంతరం ఆమెతో మాట్లాడారు. ఆరోగ్యం, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'ప్రతి నెలా 1న లక్ష్మీదేవి మా ఇంటికి వస్తోంది. ఆ డబ్బు మందుల కోసం ఉపయోగపడుతోంది. నాకు షుగర్, థైరాయిడ్ ఉన్నాయి. మీ రుణం తీర్చుకోలేం. నేను యోగిని.. పెళ్లి చేసుకోలేదు. నేను చెబుతున్నా.. మీరు కుటుంబంతో సంతోషంగా, చల్లగా ఉండాలి. మీ మనుమడు కూడా సీఎం అవ్వాలి.' అని ఝాన్సీ అన్నారు. కాగా, ఆమెకు సీఎం రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఇల్లు కూడా కట్టిస్తానని హామీ ఇచ్చారు. స్వయంగా పర్యవేక్షణ చేసి ఇంటి నిర్మాణం జరిగేలా చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

**విజయనగరం పర్యటన రద్దు**

గుంతలు లేని రోడ్లు కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు శనివారం విజయనగరం జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు రావాల్సి ఉండగా ఈ కార్యక్రమం రద్దయ్యింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో సీఎం పర్యటన వాయిదా పడింది.

### 14 ఏళ్ల కిందట వెలిగించిన దీపం ఫలితం

## నేడు కనిపించింది: పవన్ కల్యాణ్

భవిష్యత్ అంధకారంలా మారిపోయిందని, జీవితంలో చిమ్మచీకటి నెలకొందని పేర్కొన్నారు. అయితే, 14 ఏళ్ల కిందట ఇక్కడి ఆలయంలో వెలిగించిన దీపం ఫలితం ఇటీవలి ఎన్నికల్లో కనిపించిందని పవన్ వివరించారు. ఇవాళ రాష్ట్రానికే కాదు, దేశంలోని ఎన్డీయే ప్రభుత్వానికి అండగా నిలబడే శక్తిని, ధైర్యాన్ని ప్రజలతో పాటు ఇక్కడి లక్ష్మీనరసింహస్వామి ఇచ్చారని వెల్లడించారు.



# పెట్టుబడులే లక్ష్యంగా!

టీడీపీ వర్గాలు తెలిపాయి. రెడ్‌మండ్‌లోని మైక్రోసాఫ్ట్ కేంద్ర కార్యాలయంలో సీఈవో సత్య నాదెళ్లతో లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు సహకరించాలని.. రాజధాని అమరావతిని కృత్రిమ మే?ధ (ఏఐ) రాజధానిగా తీర్చిదిద్దేందుకు తోడ్పడాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఐటీ హబ్‌ల ఏర్పాటు ద్వారా ఆంధ్రను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రంగా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు రచిస్తున్నారని.. రాష్ట్రంలోని ఐటీ టాలెంట్‌పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు పెరిగేలా మైక్రోసాఫ్ట్ సహకరించాలని కూడా కోరారు. రాష్ట్ర సందర్శనకు రావాలని సత్య నాదెళ్లను ఆహ్వానించారు. అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌ను కూడా లోకేశ్ కలిశారు. డిజిటల్ మీడియా, క్లౌడ్ ఆధారిత సేవల్లో అగ్రగామిగా ఉన్న అడోబ్‌ను రాష్ట్రంలోనూ స్థాపించి సేవలను విస్తరించాలని ఆయన్ను కోరారు. డాక్యుమెంటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, పబ్లిక్ సర్వీసలను క్రమబద్ధీకరించడం.. ప్రభుత్వ వ్యవస్థలను మరింత సమర్థంగా నిర్వహించేలా స్మార్ట్ గవర్నెన్స్, స్మార్ట్ సిటీస్, ఏఐ–డివైస్ సొల్యూషన్స్ అమలులో రాష్ట్రప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ప్రతిపాదించారు. అలాగే యాపిల్ సంస్థ ఏర్పాటుకు రాష్ట్రం అనువైన ప్రాంతమని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ప్రియా సుబ్రహ్మణ్యానికి ఆయన వివరించారు. పెట్టుబడులు పెట్టేందుకు రావాలని ఆహ్వానించారు. లాస్‌వెగాసలో ప్రారంభం కానున్న ఐటీ సర్వ్ సినర్జీ సమ్మిట్ అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఎండీ రేచల్, పెప్సికో మాజీ సీఈవో ఇంద్రనూయి, రివేచర్ సీఈవో అశ్విన్ భరత్, సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా పియాలతోనూ భేటీ అయ్యారు. టెక్నాలజీ, తయారీరంగంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. గూగుల్ క్లౌడ్ సీఈవో, వైస్ ప్రెసిడెంట్ థామస్ కురియన్, బికాస్ కొలేలను లోకేశ్ కలిశారు. విశాఖలో క్లౌడ్ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. డేటా సేవల రంగానికి ఈ నగరం అనువైన ప్రదేశమన్నారు. ఈ–గవర్నెన్స్, డిజిటల్ విద్యలో తమ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని గూగుల్‌ను కోరారు. విశాఖను స్టార్టప్, మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ఇండియా స్పోరా, యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులకు కూడా విజ్ఞప్తి చేశారు. 500 ఫార్చ్యూన్ కంపెనీల అధినేతలతోనూ చర్చలు జరిపారు.

# ఏలూరులో పండుగ వాతావరణం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ 1.11.2024 7 వ డివిజన్ తూర్పు వీధిలో అట్టహాసంగా ప్రారంభమైన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఏలూరు జిల్లాలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పేర్కొన్నారు. స్థానిక 7 వ డివిజన్ తూర్పు వీధిలోని దాసాంజనేయ స్వామి గుడి రోడ్డులో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ (చంటి), ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, టిడిపి నాయకులు, కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎమ్.ఆర్. పెదబాబుతో కలసి పాల్గొన్నారు. తూర్పు వీధిలో లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి, స్వయంగా పెన్షన్లు అందజేయడంతో వారి కళ్ళల్లో ఆనందం వ్యక్తమైంది.. 7 వ డివిజన్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. ఈరోజు నవంబర్ ఒకటవ తేదీ కావడంతో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఉదయం 5:30 ని.ల నుండే ప్రజాప్రతినిధులు, అధికారులు పెన్షన్ల పంపిణీలో నిమగ్నమైయ్యారు.. లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడంతో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు.. లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి, పెన్షన్ మొత్తాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో పేదలకు మేలు జరుగుతోందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పెన్షన్ల పెంపు హామీని నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.. ఎన్నికలకు ముందు కూటమి ఇచ్చిన మేనిఫెస్టో అమలుకు చేపట్టిన చర్యలు, అందించిన పథకాలు, చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను ప్రజలకు సవివరంగా వివరిస్తూ, వారిలో భరోసా నింపుతూ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అందర్నీ కలుపుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగానే పలు డివిజన్‌లలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంతో పాటూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు.. మొదటి రోజే జిల్లాలో నూరుశాతం పెన్షన్ల పంపిణీ పూర్తిచేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మొత్తం 2 లక్షల 65 వేల 992 మందికి 113 కోట్ల 67 లక్షల రూపాయలను ఫెన్షన్లుగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల



నాయుడు, కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎమ్.ఆర్. పెదబాబు మాట్లాడుతూ పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ జరుగుతోందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచిన పెన్షన్ మొత్తాలను లబ్దిదారులకు అందజేయడంతో వారంతా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు.. 7వ డివిజన్ లో మొత్తం 27 వేలమందికి 12 కోట్ల 50 లక్షల రూపాయలు పెన్షన్లుగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, టిడిపి నాయకులు మారం అను,చోడే బాలు, స్థానిక 7వ డివిజన్ జనసేన ఇంచార్జీ తెలగ్రపు వీరబాబు, డివిజన్ ప్రెసిడెంటు కొమ్మన శ్రీకాంత్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ శాంత శంకర్,డివిజన్ సెక్రటరీ కొమ్మన లక్ష్మణరావు, కమిటీ సభ్యులు మొతికి పోశయ్య , బూడిద శివ,బల్ల మల్లి, టీడీపీ డివిజన్ ఇంచార్జి రాజా మురళీ,డివిజన్ కార్యకర్తలు, మరియు వివిధ హోదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం, బిజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు , వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు..

# బాణసంచా పేలుడులో మృతుడి కుటుంబానికి మంత్రి పార్థసారథి పరామర్శ

జనసముద్రం.న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ నవంబర్ 1

సుధాకర్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందిపార్టీ తరపున లక్ష రూపాయలు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి రెండు లక్షలు పరిహారం, మృతుడి భార్యకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తాంప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తూ పటిష్ట చర్య తీసుకోవాలిరాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిఏలూరు,నవంబర్1 :ఏలూరు బాణాసంచా పేలుడులో మృతుడి కుటుంబాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరామర్శించారు. శుక్రవారం స్థానిక తూర్పు వీధి మారుతీ నగర్ కు చెందిన దుర్గేసి సుధాకర్ కుటుంబ సభ్యులను మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధ కృష్ణయ్య (చంటి ),జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంట పద్మశ్రీ, నగర మేయర్ షేక్ నూర్జహాన్, స్థానిక నాయకులు ఏస్ యం ఆర్ పెద్దబాబు,బొద్దని శ్రీనివాస్ లతో కలిసి పరామర్శించి బాధిత కుటుంబానికి అన్ని విధాలా వుంటామని భరోసా కల్పించారు. దీపావళి పండుగ రోజున ఏలూరు తూర్పు వీధి గౌరమ్మ గుడి ప్రాంతంలో బాణాసంచా పేలుడులో మృతి చెందిన దుర్గేసి సుధాకర్ ప్రాణాలు కోల్పోయారు వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి మట్టి ఖర్చులు నిమిత్తం 15 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే ప్రభుత్వం నుండి రావలసిన ఎక్స్ గ్రేషియా త్వరగా వారికి అందేలా చేయాలని అధికారులను ఆదేశించారు. దుర్గేష్ సుధాకర్ కుటుంబ సభ్యులకు ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అనంతరం ఈ సంఘటనలో గాయపడి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన రాష్ట్ర మంత్రి పార్థసారథి వారి యొక్క ఆరోగ్య పరిస్థితులు గురించి క్షతగాత్రులను అడిగి తెలుసుకున్నారు .హాస్పటల్ సూపరింటె%శీ%డెంట్ ను వారికి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి మెరుగైన వైద్యం ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని హాస్పటల్ సిబ్బందిని ఆదేశించారు అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ దుర్ఘటన జరగటం హృదయ విచారకరమని, చాలా బాధాకరమని అన్నారు. బాణాసంచా పేలుడులో




మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్నానన్నారు. మృతి చెందిన వారి కుటుంబానికి మున్సిపల్ కార్పొరేషన్ తరపున రెండు లక్షల రూపాయలు, పార్టీ తరపున ఒక లక్ష రూపాయలు అందజేస్తామన్నారు. క్షతగాత్రులకు 20వేల రూపాయలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ మరియు అగ్నిమాపక శాఖ వారు ప్రజలకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. వీరి వెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబారిష్,తహసీల్దార్ జి. వి.శేషగిరి తదితరులున్నారు.

# అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది.

**రాష్ట్రం అభివృద్ధికి 13 జిల్లాలను 26 జిల్లాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుంది**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గడికోట శ్రీకాంత్ రెడ్డి**

రాయచోటి– జనసముద్రం దినపత్రిక నవంబర్ 1 ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కొరకు మద్రాస్ లో శ్రీ పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న అమరుల య్యారన్నారు. ఆయన ఆత్మార్పణ తర్వాత ఆంధ్ర ప్రాంత జిల్లాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు.1953 అక్టోబర్ 1 న కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని, తొలి బాషా ప్రయుక్త రాష్ట్రంగా నవంబర్ 1, 1956 న హైద రాబాద్ రాజధానిగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిందన్నారు. అలా భాష ప్రాతిపదికన ఏర్పడ్డ తొలి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అన్నారు. జూన్ 2, 2014 న ఆంధ్రప్రదేశ్ ను రెండు రాష్ట్రాలుగా విభజించినప్పటికీ నవంబర్ ఒకటవ తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని జరుపుకునే సంస్కృతిని మనంకొనసాగిస్తున్నామన్నారు.సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయం మన రాష్ట్రమన్నారు. ప్రపంచంలోనే మన తెలుగు బాషకు ప్రత్యేక విలువ, గుర్తింపు, గౌరవం ఉందన్నారు. తెలుగు బాష ను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా ఇటాలియన్ యాత్రకుడు అభివర్ణించారని, దేశభాషలందు తెలుగు లెస్స అని అలనాటి చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అన్నారన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి పై 32 వేలకు పైగా కీర్తనలు రచించిన అన్నమాచార్యులు ఈ తెలుగు నేలపైనే, అది కూడా మన జిల్లాలోని తాళ్లపాక లోనే జన్మించారన్నారు. అదేవిధంగా భారత జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య తెలుగు వ్యక్తే అని అన్నారు.గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మహనీయుల స్ఫూర్తితో గ్రామ స్వరాజ్య సాధన దిశగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థను తీసుకురా వడంజరిగిందన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేర్చిన ఘనత అప్పటి సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకునిప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర అవతరణ




దినోత్సవ వేడుకలను కూటమి ప్రభుత్వం విస్మరించడం బాధాకరం... ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కూటమి ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ఈ ప్రభుత్వం అవమాన పరిచిందన్నారు.

## రాష్ట్ర స్థాయి కౌశల్ %- 2024 కౌశల్ ప్రతిభానువేషణ పరీక్ష పోస్టర్ ఆవిష్కరిస్తున్న డి ఈ ఓ శ్రీ సుబ్రహ్మణ్యం

రాయచోటి – జనసముద్రం న్యూస్ నవంబర్,1 భారతీయ విజ్ఞాన మండలి మరియు ఆంధ్ర ప్రదేశ్ సైన్స్ సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న కౌశల్ 2024 క్విజ్ మరియు పోస్టర్ పోటీలకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8,910 తరగతుల విద్యార్థులకు అనే వెబ్సైట్ లో ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని అన్నమయ్య జిల్లా డి ఇఓ సుబ్రహ్మణ్యం గారు కౌశల్ 2024 పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా కౌశల్ కోఆర్డినేటర్ మధుమతి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, విషయ విశ్లేషణ, భారతీయ విజ్ఞాన శాస్త్రం పట్ల నిబద్ధత పెంచే దిశగా ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌశల్ రాష్ట్ర అకడమిక్ టీం మెంబర్ ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహులు, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఓబుల్ రెడ్డి, జిల్లా కౌశల్ జాయింట్ కోఆర్డినేటర్ కవిత, హెడ్మాస్టర్లు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, బలరాం లు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు 8, 9, 10 తరగతుల నుండి ముగ్గురు చొప్పున విద్యార్థులు, పోస్టర్ కి 8వ తరగతి నుండి ఇద్దరు పోస్టర్ %××% కి 9వ తరగతి నుండి ఇద్దరు విద్యార్థులు షార్ట్ ఫిల్మ్/రీల్స్ కు 10వ తరగతి నుండి ఇద్దరు విద్యార్థులు నమోదు చేసుకోవడానికి అర్హులు. పై నాలుగు పోటీలకు పాఠశాల మరియు జిల్లా స్థాయిల్లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర స్థాయికి పోస్టర్ పోటీలకు ఎంపికయిన వారు పోస్టర్లను తయారు చేసుకుని రాష్ట్ర వేదిక లో ప్రదర్శించ వలెను. జిల్లా స్థాయికి పాఠశాల స్థాయి నుండి మొదటి 20 మందిని, రాష్ట్ర స్థాయికి జిల్లా నుండి మొదటి ప్రథమ ద్వితీయ స్థానంలో వచ్చిన వారిని ఎన్నుకోవడం



జరుగుతుందని తెలిపారు.



## రాష్ట్రస్థాయి సాఫ్టాల్ అండర్ - 17, కి సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ఎంపిక.

జన సముద్రం న్యూస్ మాచర్ల నవంబర్ 01.

ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా సాఫ్ట్బాల్ అండర్– 17 సెలెక్షన్లు, అక్టోబర్ 30వ తారీఖున గుంటూరు జిల్లా, రావేల జడ్పీహెచ్ స్కూల్లో జరిగాయి. ఈ సెలక్షన్స్ లో మాచర్ల సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఏ కార్తిక్, వై పార్థసారథి, జీ గణేష్ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ తుమ్మ సుజాత మాట్లాడుతూ, ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించి దేశానికి, రాష్ట్రానికి, తల్లిదండ్రులకు, మరియు పాఠశాలకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పి.ఇ.టి లు మత్తే కుమార్, ప్రతాప్, ఉపాధ్యాయులు, సంతోష్, వెంకట్, రత్న ప్రకాష్, వినేశ్, సబిత, మెర్సి, మధురవాణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ గ్రామ ఉద్యాన అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా వీరబల్లి శ్రీకాంత్



లక్కిరెడ్డిపల్లి జ్యోతి గ్రామ ఉద్యాన అసోసియేషన్ రాష్ట్ర అదనపు జనరల్ సెక్రెటరీగా వీరబల్లి శ్రీకాంత్ అన్ని జిల్లాల గ్రామ ఉద్యాన ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ ఫణింద్ర తెలిపారు ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామ ఉద్యాన ఉద్యోగుల సమస్యలను తరుపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు తన ఎంపికకు సహకరించిన గ్రామ ఉద్యాన ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు ఈయన లక్కిరెడ్డి పల్లి నివాసి కావడం తో మండల ప్రజలు బంధువులు, స్నేహితులు ,శ్రేయో భిలాషులు ధన్య వాదాలు తెలియజేస్తున్నారు



## పెన్షన్ పంపిణీ చేస్తున్న పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి

జనసముద్రం న్యూస్ నవంబర్ 01 ( పామిడి రూరల్ )

పామిడి మండల, పరధి లో ఉన్నటువంటి పోగరురు గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం. వరుసగా ఆయుదో నెల పెన్షన్, ఇంటి వద్దకే వచ్చి, ఒకటో తారీఖు నందు అవ్వ, తాతల కు, రూ.4 వేల రూపాయలు మరియు దివ్యాంగులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, మరియు టిడిపి నాయకులు ఆదేశాల మేరకు, స్థానిక పామిడి మండల కన్వీనర్, ముసలి రెడ్డి, మరియు గ్రామ సచివాలయ అధికారులు రవి,పెన్షన్ పంపిణీ చేశారు.



## చక్రధర్ డిగ్రీ కాలేజీ నందు విజిలెన్స్ వారోత్సవాలు.

జనసముద్రం న్యూస్ మాచర్ల నవంబర్ 1.స్థానిక చక్రధర్ డిగ్రీ కాలేజీ నందు ఈరోజు పవర్ గ్రిడ్ వారి ఆధ్వర్యంలో జరిగిన విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా అవినీతి కారణాలు నివారణ" అనే అంశంపై విద్యార్థులకు డిబేట్ నిర్వహించారు. ఈ డిబేట్ నందు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డిబేట్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పవర్ గ్రిడ్ వారు బహుమతులు ప్రధానం చేశారు.ఈ డిబేట్లో ప్రథమ బహుమతిని నాగలక్ష్మి రెండవ బహుమతిని షేక్. నజ్మ మూడవ బహుమతిని భ్రమరాంబ. నాలుగవ బహుమతిని ఆదర్శిని దేవి పొందారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే సాయి మార్కొండ రెడ్డి, డైరెక్టర్ ఎం మహేశ్వర్ రెడ్డి ,అధ్యాపకులు జె. గురవయ్య. ఎన్ ఎఫ్ ఎస్ రాణి. కే జ్యోతి. ఎంఎల్ ప్రసన్న. ఏ నవీన్ కుమార్ రెడ్డి. దుర్గ. తదితరులు పాల్గొన్నారు.



## కారంపూడి లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ చేసిన కటికల

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నవంబర్ 1, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. మండల కేంద్రమైన కారంపూడి లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ పాల్గొని పెన్షన్ దారులకు పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నందివాడ మండలంలో దీపం పథకాన్ని ప్రారంభించిన కూటమి పార్టీల నేతలు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.01.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ... రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు కష్టపడుతున్నారు: కూటమి పార్టీల నాయకులులినందివాడ మండలంలో దీపం పథకాన్ని ప్రారంభించిన కూటమి పార్టీల నేతలులి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను అమలు చేస్తూ... రాష్ట్ర అభివృద్ధికి, ప్రజలకు మంచి చేయడం కోసం సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు అన్నారు. నందివాడ మండలం జొన్నపాడు గ్రామంలో దీపం పథకాన్ని గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, కూటమి పార్టీల నాయకులతో కలిసి టీడీపీ నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని) ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కూటమి పార్టీల నేతలు గ్యాస్ సిలిండర్లను అందించగా...పలువురు లబ్ధిదారులు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధి..సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతుందని కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు, ప్రజలకు మంచి చేసేందుకు సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించడం సంతోషకరమని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేస్తున్న కృషిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా కుటమీ పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటీ సన్యాసిరావు, టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి, మసిముక్కు వేణుగోపాల్ రావు, ప్రభాకర్ రెడ్డి, అంజిరెడ్డి, సుబ్బారెడ్డి, గూడపాటి వెంకటేశ్వర రావు, నాగరాజు, అంబేద్కర్, గొంగళ్ళ వెంకటేశ్వరరావు కూటమి పార్టీల నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, జొన్నపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుడివాడ అభివృద్ధికి తొలి అడుగు.... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషితో...రోడ్లు, డ్రైన్ల అభివృద్ధికి రూ.10 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.01. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేరుతో...రూ.10 కోట్లు మంజూరు చేస్తూ ప్రత్యక్ష జీవో జారీ చేసిన పురపాలక పాలన మరియు పట్టణాభివృద్ధి శాఖలు ధనియాల పేట...వాంబే కాలనీ..న్యూ ఇందిరానగర్ కాలని వాసులకు తీరనున్న రోడ్లు,డ్రైనేజీల సమస్య...గుడివాడ నియోజకవర్గ ప్రజలకిచ్చిన హామీలు..అమలు చేసే దిశగా దూసుకుపోతున్న ఎమ్మెల్యే రాము...ఇప్పటికే గ్రామాల్లో ప్రారంభమైన అభివృద్ధి పనులు గుడివాడ అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో తొలి అడుగు పడింది...గుడివాడ పట్టణంలోని వార్డులు మరియు శివారు కాలనీల అభివృద్ధికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషితో రూ.10 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు అయ్యాయి. గుడివాడ పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో రోడ్లు మరియు డ్రైనేజీల అభివృద్ధికి రూ.4 కోట్లు...30వ వార్డు పరిధిలోని ధనియాల పేటలో రోడ్లు మరియు డ్రైనేజీల అభివృద్ధికి రూ.3 కోట్లు..28వ వార్డు పరిధిలోని వాంబే కాలనీ అభివృద్ధికి రూ.1.50 కోట్లు.. ఇందిరానగర్ కాలనీలో రోడ్లు మరియు డ్రైన్ల అభివృద్ధికి రూ.1.50 కోట్ల నిధులు ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి మేరకు మంజూరు అయ్యాయి. ఈ మేరకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేరుతో....పురపాలక పాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖలు...ప్రత్యక్ష జీవో జారీచేశాయి. గుడివాడ పట్టణంతో పాటుగా పేదలు అధికంగా నివాసం ఉండే శివారు కాలనీల అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే రాము చేసిన కృషి ఫలితంగానే ఈ ప్రత్యేక నిధులు మంజూరు అయ్యాయి. రెండు దశాబ్దాల క్రితం ఆవిర్భవించిన ధనియాల పేట.. వాంబే కాలనీ...న్యూ ఇందిరానగర్ కాలనీలలో కనీస వసతులు లేక... ప్రజలు ఇప్పటివరకు నానా అవస్థలు పడుతున్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి నిరంతరం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ... గుడివాడ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే రాము ప్రత్యేక దృష్టి పెట్టారు.



అమరావతి నుండి ఢిల్లీ వరకు తిరిగిన ఎమ్మెల్యే రాము కృషి ఫలితంగా విడుదలైన నిధులతో ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం కాగా... నేడు విడుదలైన జీవో ద్వారా ఇప్పటివరకు రోడ్లు, డ్రైనేజీల లాంటి కనీస వసతులు కూడా అందుబాటులో లేని కాలనీలలో ...అతి త్వరలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. గుడివాడ అభివృద్ధికి ఎమ్మెల్యే రాము చేస్తున్న కృషిని... పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. త్వరలో గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున విధులు విడుదల కానున్నాయని... ప్రజా వేదిక శాసనసభ్యులు కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.

# సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

### పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ నవంబర్ 1:-సూపర్ సిక్స్ హామీలలో భాగంగా అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ హామీల్లో"భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం" ను దీపావళి కానుక గా శ్రీ కాకుళం జిల్లా ఇచ్చాపురం నుండి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ల చేతుల మీదుగా అర్హులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ప్రభుత్వం పేదలందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో భాగంగా దీపం- 2 పథకంలో ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాది కి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల ను ప్రభుత్వం పేద ప్రజలకు అందించనున్నది.ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకొనే లబ్ధి దారులకు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాలకు 48 గంటల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీ ల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంలో



భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి శుక్రవారం రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ ముందుకు వెళు తున్నారన్నారు. గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇది పేదల ప్రభుత్వమని నిరంతరం పేదల సంక్షేమానికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద 2024-25 సంబంధించి ఉచిత గ్యాస్ రీ -ఫిల్లింగ్ పొందేందుకు మార్చి 31, 2025 వరకు లబ్ధి దారులు నమోదు చేసుకోవచ్చునని లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం రైల్వేకోడూరులో అశేష జనవాహిని మధ్య..!! ఉచిత సిలిండర్ ని ప్రారంభించిన ముక్క రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు తాసిల్దార్ మహబూబ్ చాంద్









అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 1 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు పట్టణంలోసూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని దీపావళి పండుగ కానుకగా ఏపీ ప్రభుత్వం అమలు చేసిన విషయం తెలిసిందే. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్ధిదారులకు కల్పించింది. శుక్రవారం రైల్వే కోడూరు లో ముక్కారూపానంద రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఎమ్మార్వో మహబూబ్ చాంద్ చేతుల మీదుగా దీపం-2 పథకం లాంఛనంగా ప్రారంభించారు అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను ఎన్డీఏ కూటమి నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు48 గంటల్లో సొమ్ము ఖాతాలో జమ:దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించనుంది. మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్



బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్ధిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది.నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు మొదటి సిలిండర్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. రెండో విడతలో ఏప్రిల్ 1 నుంచి జులై 30 వరకూ, మూడో విడతలో ఆగస్టు 1 నుంచి నవంబర్ 31 వరకూ, నాలుగో విడత 2025 డిసెంబర్ 1 నుంచి 2026 మార్చి 31 వరకూ బుకింగ్ చేసుకునే సౌకర్యం ఇచ్చింది.నిధులు విడుదల: ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు అందజేశారు. అమరావతిలోని సచివాలయంలో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు అయ్యే రూ.2,684 కోట్ల ఖర్చుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో మొదటి ఉచిత సిలిండర్‌కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లను పెట్రోలియం సంస్థలకు ప్రభుత్వం అందించింది.అంటూ రైల్వే కోడూర్ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ఎమ్మార్వో మహబూబ్ చాంద్ మరియు ఎండిఓ నాగార్జున చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమానికి డ్వాక్రా సంఘం వారు. రైల్వే కోడూర్ ప్రజలు జనసముద్రంగా ఇసుకేస్తే రాలనంతమంది కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..




## ఆవోపా ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములకు ఘన నివాళి.

జన సముద్రం న్యూస్ మాచర్ల, నవంబర్ 1.

ఈ రోజు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్బంగా పొట్టి శ్రీరాములు కి అవొపా మాచర్ల వారు ఘనంగా నివాళులర్పించారు మొదటగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండ వేసి ఆయన చేసిన త్యాగాలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఆవోపా ట్రస్ట్ అధ్యక్షులు జీవీకేఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రధమ బాషా ప్రయుక్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర%వా% ఏర్పాటుకు శ్రీరాములు పోరాటం, ఆమరణ నిరాహార దీక్ష వల్లనే వచ్చిందని తెలిపారు. 2014 లో జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం అని ప్రకటించారని, ఆ తర్వాత నవంబర్ 1 న ఉండటం సమంజసమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యక్రమం గా నిర్వ హించడం మదావహమాని పల్చురి నరసింహారావు అన్నారు. ఈ కార్యక్రమం లో ఆవోపా కార్యదర్శి ఓరుగంటి చెన్నకేశవ రావు, వీడేలా సుందర రావు, బచ్చు రాజా, మేడం నాగేశ్వర రావు, కొత్తమాసు రవి కుమార్, బత్తుల బ్రహ్మం, మారం గాలేశ్వర రావు, శ్రీను మొదలగు వారు పాల్గొన్నారు.

## ఈనెల 3న జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబరు 1: ఈనెల 3న జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రోడ్లు భవనాల శాఖామాత్యులు బీసీ జనార్దన్ రెడ్డి గారి అధ్యక్షతన... జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక (రాయచోటి) కలెక్టరేట్ నందలి పిజిఆర్ఎస్ సమావేశ హాలులో 3న ఉదయం 10.00 గంటలకు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో జిల్లా మంత్రివర్యులు, రాష్ట్ర రవాణా క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా నందలి ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలో అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమగ్ర నివేదికలు రూపొందించాలని జిల్లా అధికారులందరికీ ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





## పశు వైద్యాశాలను పరిశీలించిన ఆర్ ఆర్ రమేష్

జనసముద్రం న్యూస్ నవంబర్ 01( పామిడి )

గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు, గుమ్మనూరు జయరాం, ఆదేశాల మేరకు పామిడి మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచన మేరకు పామిడి మండల పశు వైద్యాధికారి కార్యాలయాన్ని సందర్శించిన పామిడి మండల నాయకుడు సమన్వయ కర్త ఆర్ఆర్ రమేష్ కార్యాలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యాలయ సిబ్బంది కి చెప్పారు. నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నుంచి సంపూర్ణ సహకారాలు ఉంటాయని మండల పశు వైద్యాధికారి ఉషా కిరణ్ కి, ఆర్ఆర్ రమేష్ తెలియ చెప్పారు.



## బహుజన లాయర్స్ ఫోరం వార్షికోత్సవాన్ని విజయవంతం చేద్దాం

జన సముద్రం న్యూస్,01 నవంబర్,అనంతపురం.

అనంతపురం జిల్లా కోర్టు లో బార అసోసియేషన్ లో బహుజన లాయర్స్ ఫోరం సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో నవంబర్ 24వ తేదీన విజయవాడలో జరగబోవు బహుజన లాయర్స్ ఫోరం ప్రథమ వార్షికోత్సవానికి వందలాది బహుజన్ లాయర్స్ హాజరుకావాలని అనంతపురం జిల్లా నుంచి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లాయర్లు తరలిరావాలని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా అనంతపురం జిల్లా బహుజన లాయర్ ఫోరం గౌరవ అధ్యక్షులుగా బి నారాయణ గారు సీనియర్ అడ్వకేట్ జిల్లా అధ్యక్షులుగా మూర్తి గారిని ఉపాధ్యక్షులుగా రమేష్ గారిని ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరి గారిని కార్యదర్శిగా దామోదర్ గారిని ఆర్గనైజింగ్ సెక్రటరీగా రేవతి గారిని ట్రెజరర్ గా అలివేలమ్మ గారిని ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశానికి బహుజన లాయస్వరం రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణప్ప గారు ముఖ్యఅతిథిగా హాజరై తగుచూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు న్యాయవాది గంగప్ప గారు హరి గారు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# 400 వత్సరాల కు పైగా చరిత్ర గల భద్రాచలం శివాలయంలో కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు.





జనసముద్రం నవంబర్1 బ్యూరో చీఫ్ టిజి, ఎపి భక్త రామదాసుగారి కాలం నుండి రామాలయంతో పాటు భద్రాచలంలో వేంచేసియున్న కాశి ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో నవంబర్ 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న కార్తీకమాసంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కు అనుబంధంగా ఉన్న శివాలయంలో కార్తీక మాసంలో ప్రతినిత్యం ప్రత్యేక పూజలు జరు పుతున్నట్లు రామాలయం కార్యనిర్వాహణాధికారి రమాదేవి తెలియజేశారు కార్తీక మాసంలో ముఖ్యమైన 4 సోమవారాల లో విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్తీక సోమవారాలలోశివ కళ్యాణం కూడా జరుగుతుందని, నవంబర్ 15వ తేదీ కార్తీక పూర్ణిమనాడు ఉమా రామలింగేశ్వరునికి ప్రత్యేక అభిషేకపూజలు ,అలాగే నవంబర్ 27వ తేదీ పవిత్ర గోదావరి నదీహారతి నిర్వ హించడం జరుగుతుందని స్థానికులు. భక్తులు సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహం పొందాలని ఈవో తెలిపారు. కార్తీక మాసంలో ఉదయం రాత్రి వేళలో కూడా తీర్థప్రసాదాల పంపిణీ జరుగుతుందని, భక్తులు ప్రతినిత్యం శివాలయంలో దీపాలు వెలిగించుకోవడానికి దీపాలు సమకూరుస్తున్నట్లు ఈవో తెలిపారు. గతంలో శివాలయంలో వేద పారాయణం, ఆస్థాన పురోహితునిచే ప్రతినిత్యం కార్తీక పురాణ ప్రవచనం, మహా మంత్రపుష్పం, భక్తులకుతీర్థప్రసాద వినియోగం జరిగేదని, వేద పండితులు అధికంగా ఉన్న ఈ సమయంలో ఋగ్వేద, యజుర్వేద, సామా వేద, అధర్వణ, శుక్ల యజుర్వేద పండితులచే ఈ నెల రోజులు త్రికాలాలలో వేద పారాయణ జరిపించినట్లయితే శివ, రామానుగ్రహంతో ఉభయతెలుగు రాష్ట్రాలుసుభిక్షంగా అభివృద్ధిచెందుతాయని భక్తులు అభిప్రాయపడుతున్నా రు. గత రెండేళ్లకు పైగా ఖాళీగా ఉన్న అత్యంత ప్రాధాన్యమైన, నిత్యావసరమైన రామాలయం ఆస్థాన పురోహితుని పోస్టును వెంటనే ఫిలప్ చేయాలని భక్తులు కోరుతున్నారు.

# దోచుకుంటానా ప్రవేట్ భారత్ ల్యాబ్




రాజంపేట – జనసముద్రం న్యూస్ నవంబరు,1

రాజంపేట పట్టణ ప్రాంతాల్లో ప్రైవేటు డయోగ్నస్టిక్ కేంద్రాలు ల్యాబ్ల నిర్వాహకులు రోగుల నుంచి అందినంత దోచేస్తున్నారు.ఇటీవల భారత్ డయాగ్నొస్టిక్ సెంటర్ లో లివర్ ఫంక్షన్ టెస్ట్ లో వాల్యూస్ ని వీడియో కాల్ లో సీరం ను చూసి వాల్యూస్ చెప్పిన ల్యాబ్ టెక్నీషియన్.బాధితుడు వేరే ల్యాబ్ లో రిపోర్ట్ చూపించి నిలదీయగా అపుడపుడు ఇలాంటివి జరుగుతూ ఉంటాయనీ చెప్పిన టెక్నీషియన్. డీ యం హెచ్ కు పిర్యాదు చేస్తానన్న బాధితుడు



# తితిదే బోర్డు సభ్యుడి గాఎమ్మెస్ రాజు ఎంపిక

## -ఎం ఎస్ రాజుకు శుభాకాంక్షలు తెలిపిన పామిడి టీడీపీ నాయకులు

జనసముద్రం న్యూస్ నవంబర్ 01 ( పామిడి )

పామిడి పట్టణం కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుతిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు పాలక మండలిలో సభ్యులుగా ఎంపిక అయినా మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ని గురువారం వారి నివాసంలో పామిడి పట్టణం కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కత్రిమల ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాసులు రెడ్డి, గౌస్ పీరా, జింకల సంజీవ, వెంకటేష్ చౌదరి తదితరులు మర్యాద పూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలియ చెప్పారు.





# పలు వార్డుల్లో పింఛన్ పంపిణీ చేసిన టిడిపి సీనియర్ నాయకులు

జనసముద్రం న్యూస్ నవంబర్ 01 ( పామిడి ) పామిడి పట్టణం నందు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ కార్యక్రమాన్ని పామిడి టిడిపి నాయకులు, పామిడి ఇంచార్జి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పామిడిలో పలు వార్డుల్లో 13,14 వార్డుల్లో బొల్లు శ్రీనివాస్ రెడ్డి, తేల్ బాషా, 13వ వార్డు ఇన్చార్జ్ నారాయణస్వామి,ఎర్రగుడి జిలన్, రసూల్ మరియు 12 వార్డ్ పంపిణీ కార్యక్రమంలో బొమ్మ మోహన్ కృష్ణ 6,7, వార్డుల్లో కరూర్ శివ వడ్డే రాము,కాలనీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీలో భాగంగా నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల సొమ్మును టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# పామిడి ఈ ఓ గోపాల్ నీ సన్మానించిన జనసేనపార్టీ సీనియర్ కార్యకర్తలు

జనసముద్రం న్యూస్ నవంబర్ 01 ( పామిడి)

పామిడి పట్టణానికి నూతనంగా వచ్చినటువంటి పట్టణ పంచాయతీ సెక్రెటరీ గోపాల్, పామిడి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకుని చక చక పలులు చేపిస్తున్నారు అదేవిధంగా ఎన్నడూ లేనటువంటి ట్రాఫిక్ ని నియంత్రించడానికి రోడ్డు వెడల్పుని చేయించి డ్రైనేజీ సమస్యలు తొందరగా పరిష్కరించే విధంగా ఆయన దగ్గరుండి పామిడి అభివృద్ధి వైపు ముందుకు సాగించడం, జరుగుతున్నది కావున అదే విధంగా పామిడి పట్టణంలో ఉన్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కలిసి నూతనంగా వచ్చిన పంచాయతీ సెక్రెటరీ గోపాల్ కు శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేసి సమస్యలపై కాలనీలో ఉన్న రోడ్లు, డ్రైనేజీ కాలువలో ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తీయించే విధంగా ఆ పార్టీ నాయకులు చర్చించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు నక్కల రామాంజనేయులు, సూరి,రాము,ప్రతాప్, నాగేంద్ర, శివ,నక్కల నవీన్ ,రవితేజ, ధనుంజయ, సందీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా శుక్రవారం శామీర్ పేట్ లోని బాబాగూడలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు.



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 01: రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా శుక్రవారం శామీర్ పేట్ లోని బాబాగూడలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో కుటుంబయజమాని గాని, సభ్యులు గాని స్వచ్ఛంధంగా తెలిపిన వివరాలను మాత్రమే ప్రోఫార్మాలలో నింపాలని కలెక్టరు సూచించారు. సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు హాజరవుతున్నారా అని ఎంపిడిఓ మమతా బాయిని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణరాష్ట్ర ఆధార్, ఓటరు కార్డులు ఉన్న వారి వివరాలను తప్పక నమోదు చేయాలని కలెక్టరు సూచించారు.

# పట్టభద్రుల ఓట్ల నమోదు పత్రాలను సర్దార్ రవీందర్ సింగ్ కు అందజేసిన పలువురు కార్పోరేటర్లు



జనసముద్రం న్యూస్ కరీంనగర్:

శుక్రవారం రోజు నగరంలో పలువురు మాజీ కార్పోరేటర్లు వారి వారి డివిజన్లలో సేకరించిన ఓట్ల నమోదు చేసిన పత్రలను మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ను వారి కార్యాలయంలో కలిసి అందజేసినారు.ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ నవంబర్ ఆరో తారీకు నాటికి ఓటు నమోదు పక్రియ ముగుస్తుందని కేవలం ఐదు రోజులు మాత్రమే ఇంకా సమయం మిగిలి ఉందని ఈ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో ఉన్న పట్టభద్రులు తమ ఓట్ల నమోదు ను చేసుకోవాలని వారు కోరారు.ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజ కవర్గంలో దాదాపుగా పది లక్షల మంది పట్టభద్రులు ఉంటారనే అంచనా ఉంది. కానీ ఇప్పటి ఓట్ల నమోదు శాతం చూసుకుంటే మాత్రం చాలా తక్కువగా ఉంది ఇంకా ఇప్పటివరకు ఒక లక్ష ఓట్లు కూడ నమోదు కాలేదని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు పట్ట భద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మేధవులు త్వరగా తమ ఓటును నమోదు చేసుకోవాలని ఓట్ల నమోదులో ఈ నాలుగు జిల్లాల పరిధిలో ఉండే వారు పెద్దఎత్తున ఓట్ల నమోదులో భాగస్వామ్యం కావాలని మనం వేసే ఓటే ప్రజాస్వామ్యానికి రక్షణ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఎడ్ల అశోక్, సాదవేణి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కొత్తకొండ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# చలో మిర్యాలగూడ నవంబర్ 3 బీసీ గర్జన బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**రాజ్ కుమార్ కురుమ**

**హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ తీన్మార్ మల్లన్న టీం**



జనసముద్రం న్యూస్ కరీంనగర్ :హుజురాబాద్ నియోజకవర్గం బీసీ ప్రజలందరూ ఎకం కావాల్సిన అవసరం ఆసన్నమైంది.నవంబర్ 3 న మిర్యాలగూడ బీసీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున బీసీ ప్రజానీకం తరలి రావాలి. బీసీ లకు జరుగుతున్న అన్యాయం అంత ఇంత కాదు జనాభా ప్రాతిపదికన మనమే సగానికి ఎక్కువ ఉన్న రిజర్వేషన్ 23% ఉంది మనకీ 42% రిజర్వేషన్ కోసం ఆనాడు భూమి కోసం బుక్తి కోసం, అనచవేసే దొరలని తరిమి కొట్టి అగ్రవర్ణాల కాళ్ళ కింద చెప్పుల పడిన ఈ రోజుని ఆనాటి చాకలి ఐలమ్మ, కొమురంభిమ్, దొడ్డి కొమురయ్య, సర్వాయి పాపన్న,లాంటివారిని ఆదర్శనంగా తీస్కొని రేపటి మన పిల్లల భవిష్యత్తు కోసం మనం కదులుదాం రండి. తీన్మార్ మల్లన్న హుజురాబాద్ టీం మిమ్మల్ని సాధారంగా ఆహ్వానిస్తుంది. బీసీ దెబ్బ అగ్రవర్ణాల గుండెల్లో రైళ్లు పరుగులు పెట్టాలి, మనమేంతో మనకంతే, అనే నినాదాన్ని బీసీ గా పుట్టిన ప్రతి ఒక్కరు బీసీల గొంతుకను తెలంగాణ నలుమూలల వ్యాపిద్దాం. ఈ కార్యక్రమనికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిధిగా వస్తున్నారు, కావున మనమంతా సంఘీభావం తెలుపుదాం అని హుజురాబాద్ నియోజకవర్గ తీన్మార్ మల్లన్న టీం ఇంచార్జి కొంగంటి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు



# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దామరచర్ల మండలం.నవంబర్ 1.(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రంలో గురువారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఉక్కు మహిళ భారతరత్న భారతదేశ ఏకైక మహిళ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ (40)వర్ధంతిని ఘనంగా నిర్వహించారు,అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ హరిత విప్లవం,పేదరిక నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి ఇందిరాగాంధీ అని కొనియాడారు,ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జిడయ్య యాదవ్,మండలకాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న,మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఖాదర్,ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు ఆకారపు గోపాల్, కొమ్ము దాసు,సినియర్ నాయకులు సదానందం,బత్తినివెంకటేశ్వర్లు,ఓర్సు వెంకటేశ్వర్లు,సందాల శంబయ్య,మైనార్టీ నాయకులు గాలిబ్,రామకృష్ణ,సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మహమ్మద్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో రైతుల బాధలను పట్టించుకోని ప్రభుత్వం



బోనకల్, ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం, జనసముద్రం న్యూస్, నవంబర్ 1:- మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగుజానేషు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రైతులు గురించి పట్టించుకోని ప్రభుత్వం అని, రైతే రాజుగా అన్నది ఒకప్పటి మాట, రైతు బికారి అన్నది నేటి మాట నిలువ చేస్తుంది అనడానికి నిదర్శనమేనీ, ఖమ్మం జిల్లా రైతు లాభం కోరుకునేది ఎప్పుడు, వ్యవసాయం లాభసాటిగా మారేది ఎప్పుడు, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఎప్పుడు, మార్కెట్ వ్యవస్థలో దళారులు తొలగినప్పుడైందని, తడిసిన పత్తి కొనేది ఎప్పుడు, రైతు జీవితమే ప్రశ్నార్థకంగా ఉంది అని, ప్రభుత్వం ఆదుకోవాలి, రైతన్న కష్టాలను ప్రభుత్వం హక్కును చేర్చుకోవాలి, ఇంతవరకు రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం రైతుకి గిట్టుబాటు ధర, 2 లక్షల రూపాయలు రుణమాఫీ, సబ్సిడీ, ఉచిత కరెంటు, బయటికి వచ్చినప్పుడే రైతు మహారాజు అవుతాడు అని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.



# కాపర్ వైర్ దొంగిలించిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చాకచక్యంతో దొంగలను పట్టుకున్న పోలీసులు

జనసముద్రం న్యూస్:(నవంబర్ 1) హుజురాబాద్. జమ్మికుంట పట్టణ పరిధిలోని దుర్గా కాలనీలో ఉన్న రైల్వే శాఖకు చెందిన ఒక ప్రైవేటు కాంట్రాక్టర్ గోదాంలో నిల్వ ఉంచిన సుమారు నాలుగున్నర లక్షల విలువ చేసే కాపర్ వైర్ ను గత నెల 29వ తేదీన గోదాం సెట్టర్ తాళాలు పగల కొట్టి సుమారు 500 కేజీల కాపర్ వైరును దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను జమ్మికుంట పోలీసులు చాకచక్యంగా 48 గంటల్లో పట్టుకోవడం జరిగిందని సిఐ వీ రవి తెలిపారు.బండావతి సందీప్ అనే వ్యక్తి మరో వ్యక్తి బాలుతో కలిసి సుమారు 5 లక్షల విలువచేసే కాపరువైరును దొంగతనం చేసి కీసర మండలం నాగారం గ్రామానికి చెందిన హేమ కనకయ్య అనే వ్యక్తికి విక్రయించినట్లు తెలిసింది. దొంగతనం జరిగినట్లు గోడౌన్ ఇంచార్జ్ జగదీష్ దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేసి దొంగలను పట్టుకున్నట్లు సిఐ తెలిపారు.దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను చాకచక్యంగా పట్టుకొని కేసును చేదించిన జమ్మికుంట పట్టణ ఎస్ఐ ఆరోగ్యం,హెడ్ కానిస్టేబుల్ నెల్లి మోహన్, సదయ్య,సంపత్ లతోపాటు కానిస్టేబుల్ వేణు మిగతా సిబ్బందిని సిఐ అభినందించారు.



## అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరా సౌకర్యం, ఫ్యాన్ వితరణ

### - పిల్లలకు, మహిళలకు ఉపయోగపడే పనులు చేసే అవకాశాన్ని నా అదృష్టంగా భావిస్తా : బీపీ నాయక్

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, నవంబర్ 1: మండల కేంద్రంలోని ఓ అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ ను వితరణగా ఇచ్చిన కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్. గత 20 సంవత్సరాలుగా నడుపుతున్న అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు తీవ్ర ఉక్కపోతతో పిల్లలు, ఇక్కడికి వచ్చే గర్భిణీలు, బాలింతలు బాగా ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని బీపీ నాయక్ దృష్టికి తీసుకువెళ్లగా అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఉందా అని అడిగారు, దీనికి నిర్వాహకులు విద్యుత్ సరఫరా కూడా లేదు చెప్పారు. 48 గంటల్లో మీ అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ తిరుగుతుంది అని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారమే రెండు రోజుల వ్యవధిలో ఆ అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరాతో పాటు, ఫ్యాన్ ను అమర్చి వారికి కానుకగా ఇచ్చారని అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు, మహిళలు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, సహాయకురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ కానుకను అందచేసిన యువజన నాయకులు రఫీ భాయ్

దామరచర్ల మండలం.నవంబర్ 1.(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రానికి చెందిన కమ్మంపాటి రేణుక వారి కుమార్తె మాధవి వివాహ శుభాకార్యానికి తన వంతు సహాయ సహకారంగా యువజన నాయకులు రఫీ భాయ్ 25కేజీల బియ్యాన్ని రఫీ భాయ్ ఆపద్బంధం ద్వారా అందచేశారు,అనంతరం మాట్లాడుతూ సామాజిక సేవ చేయడానికి ఎల్లప్పుడు ముందుంటానని అది తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఇట్టి కార్యక్రమంలొ ఎక్స్ ఎంపీటీసీ బొడ్డు విరస్వామి,ఎక్స్ ఉప సర్పంచ్ ఘనపరపు కృష్ణయ్య,మాజీ వార్డ్ మెంబర్ శెట్టిపల్లి వెంకటయ్య,మాజీ వార్డ్ మెంబర్ శెట్టిపల్లి బసవయ్య,శెట్టిపల్లి నాగేశ్వరరావు,కమ్మంపాటి నాగరాజు,బంటు రాము,మండల యువజన నాయకులు బైరం గోపి,శిరీసాల లక్ష్మణ్,బైరం నవీన్,కొండారపు వెంకటేశ్వర్లు,పల్లపు బంగారు రాజు,కోమటి శ్రీను,వెంకటేశ్వర్లు,తులసి తదితరులు పాల్గొన్నారు.



## మాలల ఐక్యత అభివృద్ధి సమావేశం కరపత్రం ఆవిష్కరణ

జనసముద్రం న్యూస్:(నవంబర్ 1) హుజురాబాద్. హుజురాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం రోజు మాలల ఐక్యత అభివృద్ధి కరపత్రలను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో మాలలు అన్ని రంగాలలో వెనుక పడిపోయారని గత 40 సంవత్సరాలుగా విద్య,ఉద్యోగం, ప్రభుత్వ పథకాలు మిగతా అన్ని రంగాల్లో కూడా చాలా వెనుకబడిపోయారని తాజా గణాంకాల ప్రకారం తెలుస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాలలపై ఒక పథకం ప్రకారం సోదర ఎస్సీ కులాల వాళ్ళు తప్పుడు విష ప్రచారం చేస్తూ దురుద్దేశంతో అబండాలు వేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మాలల జనాభా కీలకంగా పెరిగిపోయిన సమయంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్లు గాని,దళిత బంధు పథకాలలో గాని దళితులకు మూడెకరాల భూమి పంపిణీ విషయంలో గాని ఇలా అన్ని రంగాల్లో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో మాలలు విద్య, వైద్యం, వ్యాపారం, సాంకేతిక,రాజకీయ,సాంస్కృతిక మొదలగు రంగాల్లో మాలలు అందరూ ఏకమై క్రియాశీలక పాత్ర పోషిస్తారని, కరీంనగర్ జిల్లాలో జరిగే ఐక్యత అభివృద్ధి సమావేశాన్ని 03 నవంబర్ 2024 ఆదివారం రోజున మధ్యాహ్నం 02 గంటలకు పద్మనాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు,మహిళలు రైతులు రాజకీయ నాయకులు తదితరులు అంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో సొల్లు బాబు,పాక సతీష్ ,పసుల స్వామి, తొగరు బుచ్చయ్య,సొల్లు దశరథం, తొగరు బిక్షపతి,కత్తెర మల్ల సదానందం,తొగరు స్వామి,కోడం నరసింగం,సందమల్ల నరేష్, చౌడమల్ల నరేష్,జంగా అనిల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## కేదారిశ్వరి వ్రతం గౌరీ నోములు ఘనంగా నిర్వహించారు.

కొడంగల్ మండల్ నవంబర్ 1 జనసముద్రం న్యూస్.

కొడంగల్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో శుక్రవారం మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ వాణిశ్రీ యాదవ్, సులోచనమ్మ స్వగృహంలో పురోహితులు కిట్టు స్వామి ఆధ్వర్యంలో కేదారిశ్వరి వ్రతం (గౌరీ నోములు) ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ యాదవ్, శ్రీమాన్ యాదవ్, యశోద తదితరులు పాల్గొన్నారు.

# దాహం తీరేది ఎప్పుడు! కాంగ్రెస్ చెత్త పాలనకు ఇదే నిదర్శనం

**కాంగ్రెస్ గెలిపిస్తే మా బతుకులు మారుతాయని ఆశపడ్డ ప్రజానీకానికి నిరాశ మిగిలింది.**

**నీళ్లు లేక అరిగోస పడుతున్న కొమరం భీమ్ కాలనీ వాసులు.**



జన సముద్రం న్యూస్ నవంబర్ 1 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేటలో కొమరం భీమ్ కాలనీవాసులు త్రాగడానికి నీళ్లు లేక హరిగోశ పడుతున్నారు. గ్రామపంచాయతీ నీళ్లు రాక! మిషన్ భగీరథ నీళ్లు కూడా రాక! ఎన్నో సందర్భాల్లో నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నామని కొమరం భీమ్ కాలనీ ప్రజల ఆవేదన నాయకులకు విన్నవించుకున్న పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. తెల్లవారితే నీటితో మొదలయ్యే మా ప్రయాణం అంతంత మాత్రంగానే ఉంటుంది. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య కు నీళ్లు రావటం లేదని మా కాలనీ వాసులు ఎన్నో సార్లు మొరపెట్టుకున్నాం. వెంటనే నీళ్లు రప్పిస్తానని జెసిపి తో శంకుస్థాపన చేయించి పైపులైనుకు డీడీలు తీశారు అయినా నీళ్లు రాలేదు కాంగ్రెస్ వస్తే మా బ్రతుకులు మారుతాయి అని ఆశపడ్డ మాకు దురాశ మిగిలింది. ఇంట్లో ఏదైనా సమస్య వస్తే పిల్లలు వెళ్లి తండ్రిని అడిగినట్టు మాకు సమస్య వచ్చిందని మా లోకల్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గారికి విన్నవించుకున్న నెలలు గడిచి పోతున్నాయి కానీ పని జరగలేదు ఎక్కడ పేద ప్రజలను పట్టించుకునే నాయకులు పేపర్లలో ఫోటోలలో స్టిల్స్ పెడుతూ ఏదో తూతూ మంత్రంగా పని జరిపించుకొని వెళ్తారు ఆయన ఏ ప్రభుత్వం మారిన పేదవాడు పేదవాడిగానే ఉంటున్నాడు ఉన్నవాడు ఉన్నోడు అవుతున్నాడు నేను మీకు ఉన్నాను అని వాగ్దానాలు చేయడమే కాదు మాకు కష్టం వచ్చినప్పుడు మా వెంట ఉండి మా కష్టాన్ని తీర్చే వాడే అసలైన నాయకుడు కనీసం అధికారులు అయినా పట్టించుకోని ఈ పైపులైను పనిని ముగించి మాకు మంచినీళ్లు తెప్పించగలరని విన్నవించుకుంటున్నాం. లేనిపక్షంలో కొమరం భీం కాలనీ వాసులతో పెద్ద ఎత్తున కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తాం మా నీటి బాధలు తీర్చే వారు లేరా అంటున్న కొమరం భీమ్ కాలనీ ప్రజలు.

# తూర్పార పట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలి**

**కొనుగోలు కేంద్రాల సందర్శనలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్మయి**

**ధాన్యం కుప్పలు పోసి 20రోజులైన తూకం వేయడం లేదని అధికారులను ప్రశ్నించిన రైతులు**




చిగురుమామిడి జనసముద్రం న్యూస్ నవంబర్ 1:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి, సుందరగిరి,బొమ్మనపల్లి,ఇందుర్తి,గుణుకులపల్లి తదితర గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్మయి అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కొనుగోలు సెంటర్లను సందర్శించి రైతులతో మాట్లాడారు.రైతులు తూర్పార పట్టిన నాణ్యమైన వరి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వారు స్పష్టం చేశారు.వెంటనే యుద్ధ ప్రాతిపదికన వరి ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని,మిల్లుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలని నిర్వాహకులకు సూచించారు. సెంటర్ల వద్ద ఉన్న రిజిస్టర్ లను పరిశీలించి ప్రతిరోజు వచ్చిన వరి ధాన్యాన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు.రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే ఆలోచన ఉందా లేదా అని రైతు బద్దం మల్లారెడ్డి, మంద శ్రీనివాస్,శ్రీమూర్తి వెంకన్న,రమేష్,పిట్టల కనుకవ్వలు ప్రశ్నించారు.కొనుగోలు సెంటర్ వద్దకు ధాన్యం తీసుకువచ్చి 20రోజులు గడుస్తున్న ఇప్పటివరకు కొనుగోలు చేయడం లేదని,దీంతో దళారులకు విక్రయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు రైతులు అడిషనల్ కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వరి ధాన్యాన్ని తూర్పార పట్టాలంటే యంత్రాలు సరిపోవని, వరి ధాన్యం గతంలో ఎప్పుడు కూడా తూర్పార పట్టలేదని ఇప్పుడు కొత్త నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులు గురి చేయటం తగదని రైతులు స్పష్టం చేశారు.ప్రభుత్వానికి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ఆలోచన ఉందో లేదో స్పష్టం చేయాలని రైతులు అధికారులను ప్రశ్నించారు.లేనిపోని నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేయాలని చూడటం సరైనది కాదన్నారు. ఎన్నికలకు ముందు 500రూపాయల బోనస్ వరి ధాన్యానికి ఇస్తామని చెప్పి, అధికారులకు వచ్చాక కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మోసం చేయడం ఎంతవరకు సమంజసం అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, ఐకెపి ఎపిఎం మట్టెల సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో సీఈవో నరసయ్య, కాంగ్రెస్ నాయకులు పూదరి వేణుగోపాల్ గౌడ్,పలు శాఖల అధికారులు,తదితరులు ఉన్నారు.




## రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జనసముద్రం న్యూస్ కరీంనగర్:

రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం బీసీ కమిషన్ నిర్వహించిన సమావేశానికి కోరుట్ల ఎమ్మెల్యే, టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి కౌశిక్ హాజరయ్యారు.కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కాకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.హైకోర్టు నిబంధనలు తుంగలో తొక్కి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు

## గంగారంలో వైభవంగా దీపావళి పండగ శోభ



మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం అక్టోబర్ 31 గంగారం మండల కేంద్రము లో దీపావళి పండగను పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా దీపావళి పండగను టపాసులు కాల్చే వైభవంగా జరుపుకున్నారు. కొందరు దీపావళి పండగను 5రోజులు జరుపుకుంటారు మొదట దాన్ తీరస్ వస్తుంది ఈ రోజు ధన్వంతరిని పూజించే సంప్రదాయం ఉంది 2,వ రోజు చోటి దీపావళి చతుర్థి తేదిన జరుపుతారు.ఈ రోజు శ్రీ కృష్ణుడు సత్యభామ తో కలిసి నరకాసురుడు అనే రాక్షసుణ్ణి సంహరించినట్లు నమ్ముతారు.దీపావళి రోజున శ్రీ గణేశుని .లక్ష్మీదేవిని కుబేరుని కాళీమాతను సరస్వతీ దేవిని పూజించి.సంప్రదాయం ఉంది.గోవర్ధన పూజ 4వ రోజు .అన్నా చెల్లెళ్ళ పండగా 5,వ రోజు జరుపుకుంటారు.



## గిరి ప్రదక్షణలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

భువనగిరి యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం,స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం రోజున యాదగిరిగుట్ట (యాదాద్రి) కొండ చుట్టూ గిరి ప్రదక్షణలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన వెంట జియాపల్లి మాజీ ఎంపిటిసి మన్నె బాలరాజు,నాయకులు అమృతం శివ,శశాంక్,గోలనుకొండ వికాస్ పాల్గొన్నారు.



## ఎల్ఈడి లైట్లను బహుకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి

దామరచర్ల మండలం.నవంబర్ 1.(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలొ మండల కేంద్రానికి చెందిన వాలిబాల్ క్రీడాకారులకు సాయంత్రం పూట ఆటలు ఆడటానికి వీలుగా మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణం మోహన్ రెడ్డి ఎల్ఈడీ లైట్లను బహుకరించి క్రీడా ప్రాంగణం లొ వెలుగులు నింపారు,అనంతరం వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో కూడా యువతరం ముందుండాలని క్రీడాకారులు మండల పరిదే కాకుండా జిల్లా,రాష్ట్ర పోటీలలో కూడ పాల్గొని ఉన్నతమైన శిఖరాలకు చేరాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలొ గాలి రవీందర్ రెడ్డి,అనిల్ కుమార్,మేడి సందీప్,గాలం వేణు,క్రాంతి,సందీప్,వినయ్,రవి,శ్యామ్,వంశీ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయం అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైనటువంటి వంగవీటి రామారావు గారిని సన్మానించిన బూత్ కమిటీ సభ్యులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 2 ( హుజూర్నగర్ నియోజకవర్గం ప్రతినిధి అలవాల రవికుమార్ కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ శ్రీ గౌరవనీయులైన శ్రీ నలమంద ఉత్తంకుమార్ రెడ్డి ప్రియ శిష్యుడు అయిన వంగవీటి రామారావు గారు గ్రంథాలయ చైర్మన్గా ఏకగ్రీవంగా నిర్మించిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ హుజూర్నగర్ గ్రంథాలయాన్ని ప్రత్యేక చొరచూపి గ్రంథాలయం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా హుజుర్నగర్ కన్వీనర్ ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు మున్సిపల్ కౌన్సిలర్ కష్టాల శ్రవణ్ కుమార్ ఐఎన్టిసి మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి వీరబాబు మాజీ యూత్ కాంగ్రెస్ మాజీ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి కస్తాల రవీందర్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రేడాపంగు రాము కష్టాల సైదులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం 02,నవంబర్,2024

# ఘనంగా లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం

దామరచర్ల మండలం.నవంబర్ 1.
(జనసముద్రం న్యూస్):
దామరచర్ల మండల పరిధిలోని వాడపల్లి గ్రామం నందు గల ప్రసిద్ధి చెందిన లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నందు స్వాతి నక్షత్రం పర్వదినం సందర్భంగా స్వర్ణగిరి యదాద్రి తిరుమల దేవస్థానం అద్వర్యంలొ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పర్యవేక్షణలొ 726 సంవత్సరాల తరువాత శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు,ఇట్టి కల్యాణ మహొత్సవానికి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘ్వీర్ రెడ్డి దంపతులు మరియు ఐఏఎస్ శరత్ కుమార్ దంపతులు పాల్గొన్నారు,వారికి నాయకులు మరియు పుజారులు సాదర స్వాగతం పలికారు,



అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి కళ్యాణ మహొత్సవంలొ పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఇట్టి కళ్యాణ మహొత్సవంలొ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



- ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- గ్యాస్ వాహనాన్ని నడిపిన టీటీడీ బోర్డు మెంబెర్ &ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు

మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్
జనసముద్రం దినపత్రిక, నవంబర్ 1
మడకశిర పట్టణంలోని అమరపురం బస్టాండులో దీపావళి కానుకగా ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది.
ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమాల తిప్పేస్వామి కార్యక్రమంలో పాల్గొని గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు,మడకశిర నియోజకవర్గానికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించాలంటే రూ.21.30కోట్లు ప్రభుత్వం పై భారం పడుతుందన్నారు.
మహిళలకు ఇచ్చినమాటనిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు,రాష్ట్రంలో సంపద సృష్టించి ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పంతో ఉందన్నారు గతప్రభుత్వంలోరాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి అప్పుల పాలు చేశారన్నారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అన్ని చెక్క దిద్ది నిరుద్యోగులకు ఉద్యోగాలు, అభివృద్ధి పనులు దశల వారీగా పూర్తి చేయడానికిముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు,
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్లు మున్సిపల్ మరియు ప్రభుత్వ అధికారులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు,క్లస్టరు యూనిట్ బూత్ ఇన్చార్జులు, టిడిపి జనసేన బిజెపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# రచ్చమల్లపాడు గ్రామంలో స్కూలు విద్యార్థిని, విద్యార్థులకు భోజనం ప్లేట్లు, ప్యాడ్లు అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రం న్యూస్, నవంబర్ 1, వెల్దుర్తి మండలం. మండల పరిధిలోని రచ్చుమాలపాడు గ్రామంలోని స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు భోజన ప్లేట్లను ఫాడ్స్ సూదుల కోటయ్య సీతారావమ్మ జ్ఞాపకార్ధంగా సూదుల చిన్న మల్లయ్య ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు భోజన ప్లేట్లను అందజేశారు. అలాగే ప్యాడ్లను షేక్ పెద్ద సైదా జ్ఞాపకార్థం షేక్ జానీ సహకారంతో ఎమ్మెల్యే గారి చేతులు మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యంగాఆనందంగా ఆహ్లాదకరమైన క్రీడా ప్రాంగణాన్ని అందుబాటులోకి తీసుకొస్తానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తల్లి తండ్రి గురువు దైవం అని గురువు తర్వాతే దైవమని ఈ విద్యార్థులను చూస్తుంటే పూర్వం రోజులు గుర్తుకొస్తున్నాయని వారి గురువులు గుర్తుకొస్తున్నారని తెలిపారు. అలాగే మొదటి నుండి పల్నాడు ప్రాంతం వెనుకబడిన ప్రాంతంగా ఉందని విద్యార్థులు చదువుపై దృష్టి సారించి గొప్ప చదువులు చదివి మన పల్నాడు ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని ఆయన మనసారా ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూదుల చిన్న మల్లయ్య టిడిపి యువ నాయకులు, సూదుల నారాయణ, షేక్ జానీ, తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు మరియుకార్యకర్తలుఅభిమానులు, స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 7వరోజు అన్నదానం





జనసముద్రం న్యూస్:బిక్కవోలు,నవంబర్:01
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 7వరోజు మాలధారణ చేసిన స్వాములు కి అయ్యప్ప స్వామి భక్తసమాజం వారు భిక్ష ఏర్పాటు చేశారు. అని ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు పాల్గొంటున్నారు అని అలాగే ఈ రోజు తెల్లవారు జామున 4 గంటలకి స్వామి వారికి విశేష అభిషేకం సత్తి వీరెడ్డి స్వామి తాడి సత్యనారాయణ రెడ్డి స్వామి చేతులు మీద జరిగింది అని ఆలయ చైర్మన్ గురుస్వామి సబ్బేళ్ల రామారెడ్డి స్వామి తెలియజేసారు.. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.

# వాల్మీకి ప్రసన్నంద పురి స్వామి కి స్వాగతం పలికిన వీర

జనసముద్రం న్యూస్ నవంబర్ 01 ( పామిడి )
అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో ఉన్నటువంటి పామిడి వీరా పిలుపుమేరకు వారి స్వగృహం నందు శ్రీ శ్రీ శ్రీ పరమపూజ్య జగద్గురు వాల్మీకి ప్రసన్నాంద పురి మహా స్వామీజీ కి స్వాగతం పలికిన ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు కుటుంబం సమేతంగా మరియు పామిడి పట్టణ వాల్మీకి సోదరులు స్వామీజీని చూడడానికి పామిడి వీరా స్వగృహమునకు వచ్చారు. భక్తాదలను చూసి స్వామీజీ పులకించిపోయారు, పామిడి వాల్మీకి సోదరులు హాజరయ్యారు.



# దీపం 2 పథకం కింద ఉచిత సిలిండర్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, నవంబర్ 1,పల్నాడు జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం
మండల కేంద్రంలోని శ్రీరాంపురం తండా గ్రామంలో దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే దీపం 2 పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు సంవత్సరానికి అందించబడతాయని అన్నారు. అలాగే కులాలకు మతాలకు అతీతంగా అందరికీ న్యాయం చేసే ప్రభుత్వం ఎన్ డి ఏ ప్రభుత్వమని అన్నారు. అలాగే గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని తెలిపారు. అలాగే రాష్ట్రాన్ని గంజాయి మత్తులో దింపిన ప్రభుత్వమని ,గత ప్రభుత్వంలో అనేక అల్లర్లకు గొడవలకు పాల్పడి ప్రజలను చిన్నాభిన్నం చేసిన ప్రభుత్వమని, రైతు యువజన శ్రామిక కాంగ్రెస్ పార్టీ అని పేరు పెట్టి రైతులను నిలువునా ముంచిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు నడవాలంటే ఒక కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం అని అన్నారు. అలాగే రానున్న ఐదు సంవత్సరాలలో వరికెపూడిశెల ప్రాజెక్టు నిర్మించిన తర్వాతే రాజకీయం గురించి మాట్లాడతానని, ప్రజలు ఆశీర్వదిస్తేనే తిరిగి మళ్లీ మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యునిగా పోటీ చేస్తానని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాగా తాను అబద్ధాలు చెప్పనని ఇచ్చిన మాట ప్రకారం ఒకదాని తర్వాత ఒకటి పూర్తి చేసుకుంటూ ముందుకు వెళ్తామని గొడవలకు ఎటువంటి అల్లర్లకు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్పడితే సహించబోనని కరాకండిగా తేల్చి చెప్పేశారు. మన రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి వైపు ముందుకు అడుగులు వేయాలంటే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు ఒకరినొకరు గౌరవించుకుంటూ ప్రభుత్వానికి సానుకూలంగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. . సామాజిక పెన్షన్లు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి దక్కుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని అలరించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య, వెల్దుర్తి మండల టిడిపి పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశవత్ మల్లయ్య నాయక్, శ్రీరాంపురం తండా గ్రామ మాజీ సర్పంచ్ అంజి నాయక్, దేశవత్ శివాజీ నాయక్, రచ్చమల్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ సూదుల చిన్నమల్లయ్య , టీడీపీ యువ నాయకులు సూదుల నారాయణ, కూటమి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులు, శ్రీరాంపురంతండా గ్రామస్తులు పాల్గొన్నారు.





# పల్నాడు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పెద్దారెడ్డి టీం

జనసముద్రంన్యూస్, నవంబర్ 1,
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ముటుకూరు గ్రామంలో దసరా సందర్భంగా ముటుకూరు తెలుగు యువత పల్నాడు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముటుకూరు గ్రామ పెద్దల సహాయ సహకారాలతో నిర్వహించారు. అక్టోబర్ 31 దీపావళి సందర్భంగా సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్లు నిర్వహించారు. మొదటి బహుమతి పెద్దారెడ్డి మాచర్ల టీం గెలుపొందింది గెలుపొందిన మాచర్ల పెద్దారెడ్డి టీం 30 వేల రూపాయలను ముటుకూరు గ్రామ పెద్దలు సునీత సాయి శంకర్ ఎంపీపీ దుర్గి, లింగా రమేష్ టిడిపి మండల నాయకులు, పుట్ట భార్గవ్ టిడిపి యువ నాయకులు బహుకరించారు. ద్వితీయ బహుమతి ముటుకూరు హెూం టీం గెలుపొందింది వీరికి దొండపాటి చెన్నయ్య ముటుకూరు గ్రామ సర్పంచ్, దొండపాటి అనంతరామయ్య టిడిపి నాయకులు, దొండపాటి అంజయ్య టిడిపి క్లస్టర్, మన రెస్టారెంట్ 20 వేల రూపాయలు బహుమతి అందజేశారు.



తృతీయ బహుమతి వెల్దుర్తి టీం గెలుపొందింది. వీరికి మానుపాటి దాసరాదయ్య , పార్వతమ్మ ముటుకూరు మాజీ సర్పంచ్ వారి జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు మానుపాటి అమరాకృష్ణ గెలుపొందిన వెల్దుర్తి టీంకు పదివేల రూపాయలను బహుకరించారు. బెస్ట్ బ్యాట్స్మెన్ గా క్రాంతి వెల్దుర్తి టీం నిలిచాడు, అలాగే బెస్ట్ బౌలర్ మరియు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా మాచర్ల సుధీర్ కుమార్ సాధించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 5116 లు మాచర్ల రవీంద్ర మరియు కుక్కమూడి మరియదాసు విద్యా కమిటీ చైర్మన్ లు అందజేశారు. అలాగే బెస్ట్ బ్యాట్స్మెన్ 4116 లు ముటుకూరు సచివాలయ సిబ్బంది. అందజేశారు. అలాగే బెస్ట్ బౌలర్ కి 4116 లు కొప్పనాతి వీర్రాజు టీచర్ అందజేశారు. అలాగే మెన్ ఆఫ్ ది మ్యాచ్ షీల్డ్ జనసేన పార్టీ దుర్గి మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాసరావు అందజేశారు. ఈ టోర్నమెంట్ మెయింటినెన్స్ చేసినందుకు నక్క శ్రీను ఖర్చును అందజేశారు. ఈ సందర్భంగా ముటుకూరు గ్రామ పెద్దలు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ముటుకూరు పేరు ప్రఖ్యాతలు నాలు దిశల వ్యాపించేలా ఇలాంటి మంచి కార్యక్రమాలకు గ్రామ పెద్దలు సహాయ సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. అలాగే తెలుగు యువత ఆర్గనైజర్స్ మాట్లాడుతూ ముటుకూరుగ్రామంలోఎటువంటిమంచికార్యక్రమాలనిర్వహించాలన్నప్పుడల్లా మమ్మల్ని నడిపిస్తున్న మా గ్రామ పెద్దలకు, నాయకులకు, గ్రామస్తులకు మేము ఎప్పుడు రుణపడిఉంటామనిఊరికిమంచిపేరు తీసుకొస్తామని తెలియజేశారు.

# పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం, ఉచిత గ్యాస్ పంపిణీలో గుమ్మనూర్ ఈశ్వర్

జనసముద్రం న్యూస్ నవంబర్ 01 ( పామిడి )
గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు దీపం పథకం 2 లో భాగంగా పామిడి పట్టణం నందు ఏర్పాటుచేసిన ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ మరియు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించడం జరిగింది. ఈరోజు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకే పామిడి పట్టణం నందు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం జరిగిందని గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు. అదేవిధంగా ఈరోజు పండగ ఉన్నా కూడా ప్రజలు ఇబ్బంది పడకూడదని ఈ గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమానికి. కత్రిమల ప్రభాకర్, బొల్లు శ్రీనివాస్ రెడ్డి, గౌస్ పేరా, బొమ్మ మోహన్, ఆర్ఆర్ రమేష్,మరియు టిడిపి కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు. మరియు అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# డిండి లో ఘనంగా మహబూబ్ సుభాని దర్గా గంధోత్సవం







జనసముద్రం నవంబర్ 01: డిండి :
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు శుక్రవారం గ్యార్వి పండుగను ఘనంగా నిర్వహించారు.స్థానిక షాదీఖానా నుండి మేళ తాళాలతో గంధాన్ని మహబూబ్ సుభాని దర్గా వద్దకు అంగరంగ వైభోవంగా తీసుకువచ్చారు.
మధ్యాహ్నం దర్గా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.దర్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి,భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. దర్గాను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మతాలకతీతంగా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.
గందోత్సవ ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రాజు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వడ్త్య రమేష్ నాయక్,దొంతినేని వెంకటేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ మేకల సాయమ్మ ,గుర్రం రాములు,బయ్య మల్లయ్య,వావిళ్ళ సల్లయ్య, బల్మూరి వెంకటయ్య,పున్న దినేష్,మాజీ ఎంపిటిసి ఆమనగంటి రాధిక,ఏటి కృష్ణ,మేకల కాశన్న, బాదమోని శ్రీనివాస్ గౌడ్,గిరమోని శ్రీనివాస్,పొలం లక్ష్మణ్,గుర్రం సురేష్,సూదిని రాజేందర్ రెడ్డి, గడ్డమీది సాయి,కాసుల ఐలేష్ చారి, అవుట మల్లేష్,పేర్ల మహేష్,ప్రవీణ్ రెడ్డి,ముస్లిం మైనార్టీ కమిటీఅధ్యక్షుడుషేక్ఉమర్,అబ్దుల్ ఖాదర్,కలీం,పీర్ మహమ్మద్, ఖయ్యూమ్,రషీద్, ఎస్.కె అన్వర్,ఎస్.కె చాంద్‌పాషా,ఎస్కేఉమర్, అబ్దుల్లా,అయ్యూబ్,అజ్మల్, ఫిర్దోస్,రహీం,కరీం,సోను, ఇస్మాయిల్,అక్బర్,బాబా, సోహెల్,జహంగీర్,సలీం,జవ్వాద్,నిరంజన్,చిన్నారులు,తదితరులు గ్రామ,పరిసర ప్రజలు పాల్గొన్నారు.
దర్గా అభివృద్ధి పనుల కొరకై ప్రత్యక్షంగా,పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన వారిని శాలువాలతో సత్కరించి,వారందరికీ ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అనంతపురం జిల్లాలో జీతాలు అందక తలడిల్లుతున్న తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ డ్రైవర్లు

జనసముద్రం న్యూస్, నవంబర్ 01:
అనంతపురం జిల్లాలో గర్భిణీలకు రాకపోకలు చేసేందుకు పనిచేస్తున్న తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు జీతాలు అందక తల డిల్లిపోతున్నారు. అనంతపురం జిల్లాలో 23 తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ వాహనాలు ఉన్నాయి. మొదటినుంచి వీరికి జీతాలు సక్రమంగా రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఈసారికి గత మూడు నెలల నుంచి జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.
డ్రైవర్లు జీతం రూ.8,800లు కాగా కటింగ్లు రూ.930లు పోను రూ.7,870లు చేతికి ఇస్తున్నారు. అయితే గత నాలుగు నెలలుగా జీతాలు అందక దుర్భర జీవితం అనుభవిస్తున్నామని తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలను పోషించుకోవడానికి ప్రతి నెలా



అప్పులుచేసి వడ్డీలు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. యాజమాన్యం కట్టాల్సిన పీఎఫ్ వాటాని కూడా సిబ్బంది జీతం నుంచి జమ చేసుకుంటున్నారని సిబ్బంది అంటున్నారు. కార్మిక చట్టం ప్రకారం యాజమాన్యం వాటా 50 శాతం, ఉద్యోగి జీతం నుంచి 50 శాతం కలిపి ప్రావిడెంట్ ఫండ్ ఖాతాకి జమ చేయాలి. తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ పైలట్ల విషయంలో యాజమాన్యం వాటా కూడా సిబ్బంది జీతం నుంచి జమ చేసుకుంటున్నారు. ఆన్లైన్లో డేటా ఎంట్రీ నమోదు చేయడానికి సెల్ఫోన్లు ఇవ్వకుండా కేవలం సిమ్ కార్డులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అయితే ఇంటర్నెట్ వాడకానికి కంపెనీ ఇచ్చిన సిమ్ కార్డులు పని చేయడం లేదని, ఇందుకో సం ప్రతి నెలా రీచార్జ్ చేసుకోవాల్సి వస్తోందని సిబ్బంది వాపోతున్నారు. నెట్ సౌకర్యం ఉంటే గాని డేటా ఆన్లైన్ చేయడం వీలుపడదని అంటు న్నారు. పైలట్ ఉద్యోగంతో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగం కూడా చేయాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. అరకొర జీతం నుంచి నెట్ బ్యాలెన్స్ రీచార్జ్ చేసుకొని బాలింతలు, గర్భిణుల వివరాలు ఆన్లైన్ చేస్తున్నామని అంటున్నారు. నాలుగు నెలల గ జీతాలు బకాయిలు తక్షణమే విడుదల చేసి, ప్రతీ నెలా ఒకటో తేదీన జీతాలు ఇచ్చే విధంగా అధికా రులు చర్యలు తీసుకోవాలనియూనియన్నాయకులుకోరుతున్నారు.

# తెలంగాణా చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా చెన్నూరి విజయలక్ష్మి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబరు 1
మహబూబాబాద్ పట్టణ పరిధిలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ప్రజా నేత చెన్నూరి విజయలక్ష్మి ఎన్నో ఏళ్లుగా చేస్తున్న సేవలకు గానూ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా నియమించండంపై సంతోషం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా చెన్నూరి విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక లో తనకు అవకాశం కల్పించి రాష్ట్ర చేనేత మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్నిక చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జీ. తార కి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ తక్కువ టైంలో ఎక్కువ నమ్మకం ఉంచి నాపై నాకు ఈ అవకాశం



కల్పించినందుకు మార్కండేయ వారసురాలుగా పద్మశాలి బిడ్డగా బీసీ బిడ్డగా మన తెలంగాణ రాష్ట్రానికి మహబూబాబాద్ జిల్లాకు మన పద్మశాలి బిడ్డలకు సహాయ సహకారాలు అందిస్తూ నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకొంటున్నాను రాష్ట్ర అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు అంటూ తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళతానని,తమ చేనేత వృత్తిదారులకు ప్రభుత్వం తరపున సంక్షేమ సాహకారాలు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తామని, నా వంతు కృషి నేను నిర్విరామంగా చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, చేనేత ఐక్యవేదిక మహిళా కమిటీ నుంచి ఉపాధ్యక్షురాలుగా తనపై నమ్మకం ఉంచిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపిన చెన్నూరివిజయలక్ష్మి.

# అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 1
మహబూబాబాద్ జిల్లా తాసిల్దార్ కార్యాలయం సెంటర్లో గల అమరులు కామ్రేడ్ శ్రీరంగ దాసులు స్మారక స్తూపం దగ్గర సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ షరీఫుద్దీన్ అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్కే బాబన్న జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే మహబూబాబాద్ బస్టాండ్ సెంటర్లో గల అమరుడు కామ్రేడ్ మాధవన స్తూపం దగ్గర సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కే భాస్కర్ రెడ్డి అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ యొక్క కార్యక్రమాలను ఉద్దేశించి ఎస్.కె మదర్ ఎస్ కే బాబన్న ప్రసంగిస్తూ... గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో




భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి , పొట్ల రాం నరసయ్య నీలం రామచంద్రయ్య మన జిల్లా ఉద్యమంలో కామ్రేడ్ దొరన్న కామ్రేడ్ మాధవ్ అన్న కామ్రేడ్ సురేష్ అన్న మురళి ఎల్లన్న పుల్లన్న గణేషు తదితరులు అమరులయ్యారు. వారి ఆశ సాధన కోసం మనము ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. విప్లవద్యమంలో నవంబర్ మాసంలోనే అనేకమంది వీరులు అమరులయ్యారు. కనుక ప్రతి సంవత్సరము ఒకటి నుండి తొమ్మిది వరకు సంస్కరణ సభలను నిర్వహించుకుంటున్నాం వారి ఆశయం దున్నే వాడికే భూమి కావాలి పీడత రాజ్యం రావాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు వారి ఆశయం కోసం తుద కంట ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, అరుణోదయ రాష్ట్ర నాయకులు పాపన్న, ఏఐకేఎంఎస్ నాయకులు నర్సిరెడ్డి, నాయకులు కేస లింగయ్య, కొలిపాక ఐలయ్య, సరిత, స్వరూప, జ్యోతి, రజిత, సుమిత, పాపయ్య, ఉమా, చరణ్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయ సాధనకై ఉద్యమిదాం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 1
మహబూబాబాద్ జిల్లా లో అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య పిలుపునిచ్చారు. నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవంలో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని కామ్రేడ్స్ శ్రీరంగ దాసు స్మారక స్తూపం వద్ద కామ్రేడ్ మండల వెంకన్న కామ్రేడ్ మాధవన్న స్మారక స్థూపం వద్ద కామ్రేడ్ గుజ్జు దేవేందర్ లు జెండాలు ఎగురవేశారు.
అనంతరం జరిగిన సభకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న అధ్యక్షత వహించగా కామ్రేడ్ మండల వెంకన్న కామ్రేడ్ గౌని ఐలయ్య లు మాట్లాడుతూ భూమి భక్తి ముక్తి కోసం సాగుతున్న విప్లవ ఉద్యమంలో నవంబర్ మాసంలోనే




అనేకమంది అమర వీరులు . రాజ్యం చేతిలో బూటకపు ఎన్కౌంటర్ పేరా, మాఫియాలు గుండాల చేతిలో,రివిజనిస్టుల,అతివాదుల చేతిలో అనేకమంది అమరులయ్యారు వారి ఆశయం పీడిత ప్రజల రాజ్యం రావాలని లక్ష్యంతో సాగుతున్న విప్లవ ఉద్యమంలో అయినా అమరులైన వారి ఆశయం తుద కంట ముందుకు తీసుకుపోతామని స్మరించుకుంటూసంస్మరణసభలనునిర్వహిస్తున్నామని వారు అన్నారు నేటి పాలకులు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఊడగం కాస్తూ పేద ప్రజలను విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశ సంపదను బహుళ జాతి కంపెనీలకు దారా దత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వము 6 గ్యారంట్ల పేరుతో అధికారులకు వచ్చి నేటికీ సంవత్సరం పూర్తి అవుతున్న వాటి అమలుకు పూనుకోవడం లేదు ఏ పాలకవర్గ పార్టీ అయినా ప్రజల్ని వంచించి మోసం చేయడం తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలం అవుతున్నాయని వారు విమర్శించారు. దేశంలోని విప్లవ కర పరిస్థితిలు ముందుకు వస్తున్నాయని పాలకవర్గాల నియంతృత్వమే కారణం అందుకోసం విప్లవకారులు ఐక్యతతో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా డివిజన్ నాయకులు బట్టు చైతన్య సామ పాపయ్య బోనగిరి మధు పర్వత కోటేష్ తెలబోయిన లక్ష్మయ్య ఎండి జబ్బర్ ఎండి కవిత బట్టు భిన్నమ్మ పొన్నం రమ కుక్కమూడి యాకయ్య రజిత మునిత కల్పన గుండెల కృష్ణ ఉప్పలయ్య అల్లి ఏకాంబరం కూరపాటి వేణు శ్రీను ముత్తయ్యనాగరాజు విజయ్ తదితరులు పాల్గొన్నారు

# కేసముద్రం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎలేందర్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు:చిలువేరు.సమ్మి గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 1
మహబూబాబాద్ జిల్లా కేసపురం మండలం లో కేసముద్రం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెడుపల్లి ఎలేందర్ తండ్రి చెడుపల్లి ఇద్దయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా శుక్రవారం సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఇద్దయ్య చిత్రపటానికి పుష్ప గుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళు లర్పించారు.



అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్, పాల్గొనడం జరిగింది

# ఆంధ్ర రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహానికి నివాళులర్పించిన కారంపూడి వాసవి క్లబ్

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి.
పట్టణంలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన అమరజీవిపొట్టి శ్రీరాముల విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించడం జరిగినది జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి కూడా పూలదండలు వేసి నివాళులర్పించడం జరిగినది.
ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి క్లబ్ వైస్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు కారంపూడి క్లబ్ధ అధ్యక్షులు కర్నాటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఆతుకూరి భాస్కర్,



ట్రెజరర్ వెచ్చా మహేష్ తదితరులు పాల్గొని నివాళు లర్పించడం జరిగినది.

# మాచర్ల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రం న్యూస్, అక్టోబర్ 31,
మాచర్ల, పలనాడు జిల్లా.
మాచర్ల నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ పర్వదినాన ప్రజలందరూ కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్షేమంగా ఉండాలని దైవాన్ని ప్రార్థించారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజలు పడ్డ కష్టాలు తొలగి దీపావళితో పురోగతి సాధించాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ దీపావళి పండుగను ప్రజలందరూ జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలన్నారు.

# కారంపూడి లో ఘనంగా జరిగిన ఇందిరాగాంధీ 40వ వర్ధంతి కార్యక్రమం

## పాల్గొన్న తూము శ్రీనివాస్ ముదిరాజ్, నాగేటి ఏడుకొండల ముదిరాజ్

జనసముద్రం న్యూస్, నవంబర్ 1,
పల్నాడు జిల్లా, కారంపూడి, మాచర్ల నియోజకవర్గం.
కారంపూడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేటి ఏడుకొండలు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని కారంపూడి పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది..
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిసిసి మెంబర్ తూము శ్రీనివాస్ ముదిరాజ్ మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ లో భాగంగా ఉచిత గ్యాస్ బుకింగ్ కార్యక్రమం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
స్థానిక దొనకొండ మండలంలోని సూపర్ సిక్స్ లో భాగంగా ఉచిత గ్యాస్ బుకింగ్ కార్యక్రమం ఇండియన్ గ్యాస్ ఏజెంట్ షేక్ అబ్దుల్లా సాద్ వారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ . ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఏ హామీలను ఇచ్చారో వాటిని ఒక్కొక్కటిగా తూచా తప్పకుండా అమలు పరుస్తామని శివ కోటేశ్వరరావు తెలిపారు రేషన్ కార్డు ఉండి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ సంవత్సరానికి మూడు అందిస్తామన్నారు దీపం 2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున పేద ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా అందించనున్నదని తెలిపారు ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్ధిదారులకు కల్పించింది గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్లకు చెల్లించిన సొమ్ము వారి ఖాతాలో జమ అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కందుల నారపరెడ్డి. కామేపల్లి చెంచయ్య. కొమ్మ తోటి సుబ్బయ్య. చెన్నయ్య. హనుమంతు. రోహిత్. కోటయ్య తదితల్లి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట్
మండలం నవంబర్1, మెదక్ జిల్లా:
చిన్నశంకరంపేట మండలం సంగాయపల్లి గ్రామ శివారు వద్ద రోడ్డుపై పోసిన ధాన్యం కుప్పను ఢీ కొని గజగట్లపల్లి గ్రామానికి చెందిన బత్తిని రమేష్ ద్విచక్ర వాహనంపై కింద పడ్డాడు.
ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గత వారం రోజుల్లో ఈ రహదారి వెంట మూడు ప్రమాదాలు జరిగిన కూడా రోడ్డుపై దాన్యం



పోసిన వారిపై అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

# దీపాల వెలుగులో దీపావళి



మహబూబాబాద్ జిల్లా
జనసముద్రం న్యూస్ ప్రతినిధి అక్టోబర్31గంగారం మండల కేంద్రము లో దీపావళి పండగను పురస్కరించుకుని ఆశ్వయుజ మాసంలోని అమావాస్య రోజున లంకను జయించి సీతాదేవి తో కలిసి శ్రీ రాముడు అయోధ్య నగరానికి తిరిగి వచ్చాడని .రామయ్య రాకను స్వాగతిస్తూ.తమ సంతోషాన్ని దీపాలు వెలిగించి అయోధ్య ప్రజలు తెలిపారని అప్పటి నుండి దీపావళి జరుపుకునే సంప్రదాయం మొదలైనదని.ఒక నమ్మకం.అంటే కాకుండా సముద్ర మదనం తర్వాత సంపదకు దేవత అయిన లక్ష్మి దేవి ఈ రోజున ప్రత్యక్షమైదని .అందుకే లక్ష్మి పూజ వైభవంగా చేస్తారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# కీసర పౌర హక్కుల దినోత్సవం




జనసముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి కీసర మండలం :

కీసర మండలంలోని కరీం గూడా గ్రామంలో గురువారం రోజున గ్రామంలోని ఎస్సీ బస్తీలో శ్రీ గౌరవ తహసిల్దార్ గారి ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయాలపై బస్తీ వాసులకు వాటి విలువలు అవగాహనకల్పించనైనది ఇట్టి కార్యక్రమమునకుసీఐవెంకటయ్య, మాజీసర్పంచి, ఎస్సీబస్తి ప్రజలు పాల్గొనను అయినది

# పట్టుబద్రుల ఓటు నమోదు చేసుకోవాలి



**- భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు...**

**- బివి శివ శంకర్ రావు....**

మెదక్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (జనసముద్రం న్యూస్):- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కొరకు తేదీ సమీపిస్తున్నందున ఓటు నమోదు చేసుకోగలరు.ఇంకా చాలామంది అభ్యర్థులు తమ ఓటు నమోదు చేసుకోలేదు. 2021 అక్టోబర్ చివరి నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న అభ్యర్థులందరూ ఓటు నమోదుకు అర్హులే కావున దయచేసి అభ్యర్థులందరూ ఓటు నమోదు చేసుకోగలరు.. గతంలో ఓటు హక్కు ఉన్నవారు కూడా తిరిగి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇట్టి నమోదు ఆన్ లైన్ లో కానీ ఆఫ్ లైన్ లో గాని చేసుకోవచ్చు ఆన్ లైన్ లో నమోదు చేసుకునే అభ్యర్థులు ముందుగా డిగ్రీ మెమో, ప్రొవిజినల్ సర్టిఫికెట్స్, ఆధార్, ఓటర్ %అం% జిరాక్స్ ల మీద ప్రభుత్వ గెజిటెడ్ అధికారితో అటే స్టేషన్ చేయించినచో అట్టి సర్టిఫికెట్ ద్వారా స్కాన్ చేసి నమోదు చేసుకోవచ్చును అట్టివారు ఫిజికల్ గా వెరిఫికేషన్ కొరకు ఎమ్మార్వో ఆఫీస్ వెళ్లాల్సిన అవసరం లేదు. గెజిటెడ్ అధికారి తో అటెస్టేడ్ లేకుండా స్కాన్ చేసినచో ఫిజికల్ వెరిఫికేషన్ కోసము స్థానిక తహసిల్దార్ కార్యాలయం వెళ్ళవలసి ఉండును. ఫిజికల్ గా నేరుగా నమోదు చేసుకునే అభ్యర్థులు ఒరిజినల్ చూపించి అక్కడే నమోదు చేసుకోగలరు. ఒకవేళ అటే స్టేషన్ కానీ దరఖాస్తులు ఏవైనా ఉంటే అవి కూడా పరిగణలోకి తీసుకొని బిఎల్ఓ లు తర్వాత వెరిఫికేషన్ వేస్తారు కావున మీరు దయచేసి సకాలంలో మీ ఓటు నమోదు చేసుకోగలరని విజ్ఞప్తి

# కోనాపూర్ లో ఘనంగా గృహ వేలు ఆరాధన పండుగ

# - హాజరైన మహిళలు





మెదక్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01
(జన సముద్రం న్యూస్ ):

చిట్కుల్ పాస్టరేట్ ప్రెసిబీటర్ ఇంచార్జ్ స్థానిక సంఘ కాపరి జేమ్స్ రవీందర్ మరియు సంతోష్ కుమార్ ఇవాంజెలిస్ట్. ధన్నూర మరియు స్థానిక సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా గృహ వెలుగు ఆరాధన పండుగ మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి గృహ వెలుగు ఆరాధన పండుగను రెవ. టీ సామ్యేల్అయ్యగారు చిట్కుల్ పాస్టరేట్ ప్రెసిబీటర్ ఇంచార్జ్ కోనాపూర్ స్థానిక సంఘ కాపరి జేమ్స్ రవీందర్, కోనాపూర్ సంతోష్ కుమార్,ధన్నూర ఇవాంజెలిస్ట్ దైవ సేవకుల ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఘనంగా గృహ వెలుగు పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దైవ సేవకులు మాట్లాడుతూ గృహ వెలుగు పండుగకు పెద్ద ఎత్తున మహిళలు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని, క్యాండిల్స్ వెలిగించి పాటలు పాడుకుంటూ సిలువ చుట్టూ తిరుగుతూ దేవుని పాటలను ధ్యానిస్తూ గృహ వెలుగు పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళలు, పురుషులు సంఘ కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు



జనసముద్రం, న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం,
నవంబర్ 1 మెదక్ జిల్లా:

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు అయిన సంఘటన చిన్న శంకరంపేట మండలం మడూరు శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. గజగట్లపల్లి గ్రామానికి చెందిన నరేష్ తన నాయనమ్మ ఎంకమ్మ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మడూరు శివారు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆటో డీ కొట్టడంతో వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. రోడ్డుపై దాన్యం పోయడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

# అకాల వర్షంతో తడిసి ముద్దయిన ధాన్యం ఆందోళనలో రైతన్నలు


**కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి నాగరాజు**



జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట్ మండలం,
నవంబర్ 1,మెదక్ జిల్లా:

ఆర్భాటంగా కొన్ని సొసైటీ కేంద్రాలలో వారి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ధాన్యం సేకరణ జరగలేదు మరియు మిగతా కొన్ని సొసైటీ కేంద్రాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకోవచ్చు ఆరబెట్టిన వారి ధాన్యం కల్లాలకే పరిమితమైంది పలుచోట్ల చేసేదేమీ లేక రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు వారి యొక్క వడ్లను విక్రయించడం జరుగుతుంది ఇంకా కొనుగోలు కేంద్రాలు ఎందుకు ఈ అకాల వర్షాల వల్ల ఇప్పటికే పలుసార్లు ధాన్యం తడిసింది దీనితో రైతులు ఇబ్బందులు పడుతున్నారు రైతుల నుంచి ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అత్తిలి నాగరాజు విమర్శించారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం

# ఘనంగా దుర్గమ్మకు పూజలు



జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట్ మండలం,
నవంబర్1,మెదక్ జిల్లా:

నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ జన్మదినం ను పురస్కరించుకొని శుక్రవారం చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి లో ని దుర్గామాత ఆలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు దంపతులు, మైనంపల్లి రోహిత్ రావు దంపతులు హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్, రామాయంపేట, పాపన్నపేట మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేమైనంపల్లిరోహిత్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మాజీ ప్రధానమంత్రి దివంగత నేత ఇందిరాగాంధీ వర్ధంతి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 1

మహబూబబాద్ పట్టణ పరిధిలో కార్యక్రమం భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీత శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని డిసిసి అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుక చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పింద్రాల రామదాస్ ఆరంద్ర వెంకటేశ్వర్లు మందాటి శ్రీనివాస్ మాట్లాడుతూ...

శ్రీమతి ఇందిరా గాంధీ గారు భారతదేశానికి వన్నె తెచ్చిన గొప్ప ప్రధానమంత్రి, ఆనాడు ప్రపంచ దేశాలన్నీ కూడా ఇండియా వైపు చూసి గర్వంగా చెప్పుకున్నారంటే ఇందిరా గాంధీ పరిపాలనని ఎంతోమంది పేద ప్రజలు అభివృద్ధి పదంలో ముందుకు పోతున్నారంటే ముఖ్య కారణం ఇందిరా గాంధీ తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాలో గిరిజనలు అయినటువంటి లంబాడి సామాజిక వర్గం కూడా 1977 సంవత్సరంలో ఎస్టిలో కలిపింది కూడా అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ వారు తీసుకొచ్చిన సంస్కరణలు భారతదేశంలో ఎన్నో సంచలనత్మక మార్పులు తీసుకొచ్చి భారతదేశాన్ని ఒక గొప్ప శక్తిగా మార్చిన గొప్ప వ్యక్తురాలు భారతరత్న ఇందిరా గాంధీ వారు నేటికీ మన నుండి దూరమై 40 సంవత్సరాలు అవుతున్న కూడా ఆ మహానేయురాలు పేరు ఎక్కడ కూడా తగ్గకుండా ప్రతి ఒక్క గ్రామాలలో మండలాలలో జిల్లాలలో భారతదేశం, ప్రపంచ వ్యాప్తంగా చెప్పుకునే వ్యక్తిగా వారు చేసిన పరిపాలనని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, ఐ ఎన్ టి యు సి టౌన్ అధ్యక్షులు మాందట శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల లక్ష్మయ్య, గారు పెంద్ర కుమార్ పేంద్ర అజయ్, తదితరులు పాల్గొన్నారు...

# డాక్టరేట్ పట్టా పొందిన జానకిరామ్ గారిని సన్మానించి సత్కరించిన ఫాస్టర్ బెన్నీ, శ్రీలత

**- డాక్టర్ జానకిరామ్ ను ఘనంగా సన్మానించిన క్రైస్తవ సోదర సోదరీమణులు..**

**- పోతరాజుపల్లి పిలదెల్ఫియా ప్రార్థన మందిరంలో ముగిసిన ఉపవాస దీక్షలు...**





మెదక్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01
( జనసముద్రం న్యూస్):

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతారాజుపల్లిలోని పిలదేల్ఫియా చర్చిలో డాక్టరేట్ పట్టా పొందిన జానకిరామ్ గారిని ఫాస్టర్ బెన్నీ శ్రీలత లు, క్రైస్తవ సోదర సోదరీమణులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ బెన్నీ శ్రీలత లు మాట్లాడుతూ డాక్టర్ జానకిరామ్ గారిని ఆ ఏసు క్రీస్తు దేవుడు చల్లగా చూడాలని, వారి కుటుంబాన్ని, వృత్తిని, వ్యాపారాన్ని వృద్ధి చెంది సమాజంలో ఒక గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకునేలా దీవించు తండ్రి అని ఏసు ప్రభువు కీర్తించి దేవుని వ్యాఖ్యం చదివి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పోతరాజుపల్లి లోని పిలదెల్ఫియ ప్రార్థన మందిరంలో గురువారం నిర్వహించిన 40 రోజుల ఉపవాస దీక్షలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ జాయ్ చేరి యాన్ హాజరై ప్రత్యేక దీవెనలు ఇచ్చి ఆశీర్వాద సందేశం ఇచ్చారు. అనంతరం డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ దైవారాధనలో ప్రభువు బిడ్డలు 40 రోజుల పాటు ఏసు క్రీస్తు ను స్తుతిస్తూ కర్ణ కఠోరంగా ఉపవాస దీక్షలు చేసి దేవునితో సహవాసం చేసి దీవించబడ్డారని పేర్కొన్నారు. ఏసు ప్రభువును కీర్తించి దేవుని ఆజ్ఞ ప్రకారం నిత్య నూతన ఉత్తేజం కోసం సపర్యలు చేస్తూ అలరించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్య రాజ్, కడిమే మోజెస్, దైవజనులు పాస్టర్ ఎస్ బెన్నీ. శ్రీలత, కే మోజెస్ సార్, పోలమూరి మోజెస్, కే ఎన్ సామ్యూల్ రాజు, లూకా, సామ్యూల్, ఇమ్మానియేల్, సామ్యూల్, లాజరు, శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్య రాజ్, కౌన్సిలర్ దుర్గారెడ్డి, ఎలీషా రావు, నాగరాజ్, శంకర్, పిలదేల్ఫియా ప్రార్థన మందిరం ఫాస్టర్ బెన్నీ, శ్రీలత లతో పాటు బ్రదర్ కుమార్, ప్రభాకర్, లక్ష్మణ్, ప్రవీణ్, ఏసుదాస్, విజయ్ కుమార్, సుబ్బారావు, నరేష్, హెూసన్నా, ప్రదీప్, అనంతరావు, సాయి, శేఖర్, వినయ్, రమేష్, డేవిడ్, మహేష్, శ్రీశైలం, సిస్టర్స్ సుశీలమ్మ, ఇందిరమ్మ, పుణ్యవతి, మహేశ్వరి, లక్ష్మి, సమాధానం, మరియమ్మ, సుసన్న, రజిత, లక్ష్మి, కృప జ్యోతి, విజయ, శోభ, ఎలమంద తదితరులు పాల్గొనీ డాక్టరేట్ పట్టా పొందిన లయన్ డాక్టర్ జానకిరామ్ గారిని శాలువాతో సన్మానించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఇంకా అనేక పెద్దలు, అనేక దైవజనులు పాల్గొన్నారు.

# అన్నదాతకు హరిగోస తప్పద....?

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా...**

**- తూకం వేయని అధికారులు...**

**- రైతన్నలను వెంటాడుతున్న వర్షం...**

**- వర్షానికి తలచిన ధాన్యాన్ని చూసి కన్నీరు పెడుతున్న రైతులు....**





మెదక్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01
( జనసముద్రం న్యూస్):-

కొల్చారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం కురిసిన అకాల భారీ వర్షానికి రైతులు ఆరబెట్టిన ధాన్యంలోకి వర్షపు నీరు చేరింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతన్నలు ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయి రైతులు ఆగమాగం అయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గత పది రోజులుగా రైతన్నలు వరి పంట కోతలు ప్రారంభించి.. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఆరబోసుకున్నారు. అకాల వర్షాలతో చేతికి వచ్చిన ధాన్యం తడిసి పోయింది. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభించినప్పటికీ తూకం వేయడం మాత్రం ప్రారంభించకపోవడంతో.. వరి ధాన్యం రాశులు కొనుగోలు కేంద్రాలలో కుప్పలు కుప్పలుగాపేరుకపోయాయని రైతులు వాపోయారు. తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వరి ధాన్యం తూకం వేసి కొనుగోళ్లుప్రారంభించాలని రైతన్నలు కోరుతున్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు

# కరీంనగర్ పోలీస్ కమీషనర్ - అభిషేక్ మొహంతి...



జనసముద్రం న్యూస్:(నవంబర్ 1)హుజురాబాద్. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏ.సీ.పీ ల నుంచి అనుమతి లేకుండా సభలు,సమావేశాలు,ఊరేగింపులనునిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు,మారణాయుధాలను ధరించి సంచరించకూడదు.రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో,ప్రసంగాలు,రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు.ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు

# దర్గా అభివృద్ధి కొరకై 50.000.రూపాయలు అందజేసిన వడ్త్య రమేష్ నాయక్





జనసముద్రం నవంబరు 01 డిండి :

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని మహబూబ్ సుభాని దర్గా వద్ద ముస్లింలు నిర్వహించిన గ్యర్వీ దర్గా షరీఫ్ గందోత్సవం, అన్నదాన కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ శుక్రవారం పాల్గొని దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ నాయక్ దర్గా అభివృద్ధి పనులకై తన వంతు సహాయంగా 50.000.రూపాయలనుకమిటీసభ్యులకుఅందజేయడం జరిగింది.అనంతరం దర్గా షరీఫ్ కమిటీ సభ్యులు వడ్త్య రమేష్ నాయక్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అద్యక్షులు గిరమోని శ్రీను,గుర్రం సురేష్,ఎండి రషీద్,ఫిర్‌మొహమ్మద్,కాసులఐలేష్‌చారి,జంతుకరెనయ్య,జహంగీర్,రామచంద్రయ్య,ఖలీల్ మరియు దర్గాకమిటీసభ్యులుఉమర్,ఖాదర్,ఖయ్యూంతదితరులుపాల్గొన్నారు.

# డప్పులో గిన్నిస్ రికార్డులు కాదు.చదువులో గిన్నిస్ రికార్డులు సంపాదించాలి

## డప్పు వద్దు. చదువే ముద్దు

జనసముద్రం న్యూస్ ,1 నవంబర్
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:

దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ (దళిత సామాజిక) వర్గానికి చెందిన యువత పెడదారిన పట్టకుండా చదువుతోనే తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని మేధావి వర్గాలు, సామాజిక వేత్తలు, కుల వివక్షత నాయకులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దళిత జాతికి డప్పు ఇవ్వలేదు.

పలక, బలపం అందించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన వజ్రాయుధం ఓటు హక్కు అనే వజ్రాయుధాన్ని అందించారు. ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే దిశగా మేధావి అందించిన విషయం తెలిసిందే. భారతదేశం గ్రామీణ ప్రాంతం. గ్రామీణ ప్రాంతంలోని కొంత యువత చెడు మార్గంలో పయనిస్తుంది.బాల్యం నుండే బడిబాట వైపు పయనించి చదువుతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.





శవాల మీద చల్లే కాసులకు ఆశించకుండా డప్పు వాయించకుండా పలక బలపంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. డప్పు వాయించడం లో గిన్నిస్ రికార్డులు కాకుండా.. చదువు లో పట్టభద్రులు, డిగ్రీలలో గిన్నిస్ రికార్డులు సంపాదించుకొని దేశ పురోగతి తోడ్పడే విధంగా యువత నడుచుకోవాల్సి ఉంది. గ్రామీణ ప్రాంతంలోని కొందరు డప్పు చేతబట్టి శవాల దగ్గర మొసలి కన్నీరు కారుస్తూ.. తమదైన శైలిలో దూసుకుపోవడం తో మేధావి వర్గాలు, సామాజిక కార్యకర్తలు,విద్యావేత్తలుఆశ్చర్యానికిగురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బాల్య దశ నుండే బడిలోకి వెళ్లినప్పుడే ఉజ్వల భవిష్యత్తులోకి పునాదులు ఏర్పడతాయి. ఆ దిశగా తమ తల్లిదండ్రులు, సంరక్షకులు పయనించాలని చదువు పై శ్రద్ధ వహించాలని విద్యా వేత్తలు కోరారు.

# మాలల ఐక్యత మహాపాదయాత్ర కరపత్రిక ఆవిష్కరణ

- ఐక్యత ఆత్మీయసభ పాదయాత్రను విజయవంతం చేయాలి
- మండల అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి మాల మహానాడు మండల సంఘంలో మండల అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో బాగంగా మాలల ఐక్యత సమ్మేళ సభ కన్వీనర్ కార్పొరేటర్ గంట శ్రీనివాస్, మాల మహానాడు సంఘ జిల్లా అధ్యక్షుడు కాడె శంకర్ కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

ఈ నెల 3వ తేదీన మధ్యాహ్నం 2గంటలకు కరీంనగర్ జిల్లా లోని మాలల్లందరితో ఆత్మీయ ఐక్యత సమ్మేళన సభను జిల్లా కేంద్రంలోని పద్మనాయకకళ్యాణమంటపంలో నిర్వహించబడునని అన్నారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఎస్సి ఎస్టీల ఐక్యతను దెబ్బతీసి



రాజ్యాధికారానికి దూరం చేయాలనే కుట్రలో బాగంగా కేంద్ర రాష్ట ప్రభుత్వాలు వర్గీకరణ అంశాన్ని నెత్తిన పెట్టుకొని మోస్తున్న చీకటి విషయాలను ప్రలందరికి తెలియజేయాలనే దృఢ సంకల్పంతో తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా ప్రాణత్యాగానికి సిద్దపడిచేస్తున్న మాలల మహా పాదయాత్ర భద్రాచలంలో అక్టోబర్ 25న ప్రారంబమైనది, డిసెంబర్ 1వరకు 1000 కిలో మీటర్లు పాదయాత్రలో భాగంగా.. నవంబర్ 10న కరీంనగర్ జిల్లా కేంద్రం గుండా సాగ నున్నందున జిల్లా కేంద్రంలోని మాలలతో పాటు 16మండలాల పరిధిలో అన్ని గ్రామల మాలలందరిని ఘనంగా స్వాగతిస్తూ... ప్రతిఒక్కరూ పాల్గొని ఐక్యతను చాటి, అభివృద్ధికి బాటలకు పునాదులు వేసే లక్ష్యంతో పాల్గొని ఐక్యత ఆత్మీయసభ, పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు..

ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, కార్యదర్శి తాళ్ళ వెంకటేష్, ఉస్మానియా విద్యార్థి పండుగ భాను తేజ, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, కోఆర్డినేటర్ దామెరె సత్యం, గిరి, అర్నకొండ అధ్యక్షుడు కాటం శంకర్, గౌలిపెల్లి మోహన్, సంబోజీ రాజేష్, ఆంజనేయులు, నరేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు..

# తెలంగాణ తల్లి విగ్రహం ముందు దీపాలు వెలిగించినందుకు

## పొనకల్ హిందూ వాహిని గ్రూప్ నుండి మైనర్ బాలిక తండ్రిని తొలగిచిన హిందూ వాహిని అడ్మిన్

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ నవంబరు 1

ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం పొనకల్ పట్టణం గ్రామపంచాయతీ బస్టాండ్ సమీపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం ముందు దీపాలు వెలిగించిన మైనర్ బాలిక ఫోటోలు పెట్టినందుకు బాలిక తండ్రిని హిందూ వాహిని పొనకల్ వాట్సాప్ గ్రూప్ హిందూ వాహిని సభ్యుడు తొలగించడం జరిగింది

ఈ సందర్భంగా తొలగించిన సభ్యుని ఎందుకు తొలగించారు అడిగితే కారణాలు గ్రూపు అడ్మిన్ సభ్యులు ఎవరు చెప్పడం లేదు

జన్నారం మండల కేంద్రంలో సంఘం గ్రూప్ అయినా ఇందు వాహిని పొనకల్ వాట్సప్ గ్రూపులో ఈనెల 31న అందాజా 11 గంటల సమయంలో హిందువు హిందువులకి సమస్య పరిష్కారం విషయంలో వాదనలు జరిగి ఒకటయ్యా



అయినప్పటికీ దీపావళి రోజున అందాజ రాత్రి 8 గంటల 30 నిమిషాలకు తెలంగాణ తల్లి విగ్రహం ముందు ఓ మైనర్ బాలిక దీపాలు వెలిగించింది ఆ సమాచారం మైనర్ బాలిక తండ్రి సమయంలో హిందూ వాహిని పొనకల్ వాట్స ప్ గ్రూపులో మైనర్ బాలిక తెలంగాణ తల్లి ముందు దీపాలు వెలిగించిన ఫోటోలు నవంబరు ఒకటిన పెట్టారు అది చూసిన హిందూ వాహిని సభ్యుడు నవంబర్ 1 వ అందజ మధ్యాహ్నం 12 గంటల:30 లోపు మైనర్ బాలిక తండ్రి వాట్సప్ నెంబర్ ను హిందు వాహిని గ్రూప్ నుండి తొలగించారు ఈ విషయంలో మైన హిందూ వాహిని పొనకల్ వాట్సప్ గ్రూపులో మైనర్ బాలిక తండ్రి వాట్సప్ నెంబర్ ను ఎందుకు తొలగించారు పూర్తి వివరాలు హిందు వాహిని వాట్సప్ గ్రూపులో తెలియపరచకుండా తొలగించడంపై హిందు వాహిని సభ్యులు పూర్తి పరిష్కారం చేయలేక మైనర్ బాలిక తండ్రిని హిందూ వాహిని గ్రూపులో జతపరచకుండా వారి మాటలపై హిందూ వాహిని పొనకల్ సభ్యులు అడ్మిని ఎలాంటి సమాచారాలు పరిష్కారం తెలుపకుండా ఉన్నారు

ఈ విషయంలో పోనకల్ హిందూ వాహిని సభ్యులపై విచారణ జరిపి మైనర్ బాలిక తండ్రిని తొలగించడం విషయమై హిందూ వాహిని సభ్యులపై పూర్తి విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని మైనర్ బాలిక తండ్రికి న్యాయం జరిగేలా కోరుతున్నారు

# సక్రమంగా బియ్యం పంపిణీ చేయని రాఘవపూర్ రేషన్ డీలర్ ఎండి సాదిక్

## అలీ పై పెద్దపల్లి ఆర్డిఓ కు ఫిర్యాదు చేసిన బొబ్బిలి సత్యనారాయణ

జనసముద్రం న్యూస్ : నవంబర్ 1
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందినఎండిసాదిక్అలీ ద్వారా నిర్వహించబడుతున్న చౌకదారుల దుకాణం నెంబర్ 3610042 నందు సమయానుసారంగా బియ్యం పంపిణీ చేయడం లేదని ఒక నెలలో 3 నుంచి 4 రోజులు మాత్రమే బియ్యం పంపిణీ చేస్తున్నారని మిగతా రోజుల్లో బియ్యం పంపిణీ చేయడం లేదని బియ్యం పంపిణీ ప్రారంభించిన 1వ రోజు ఉదయం బియ్యం పంపిణీ చేస్తే సాయంత్రం బియ్యం పంపిణీ చేయడం లేదని 2వ రోజు ఉదయం బియ్యం పంపిణీ ఉండదని మళ్లీ సాయంత్రం బియ్యం పంపిణీ చేస్తాడని మళ్లీ తర్వాత ఒకటి లేదా రెండు రోజులు ఏమీ బియ్యం



పంపిణీ చేయకుండా 3వ రోజు ఉదయం బియ్యం పంపిణీ చేస్తాడు. మళ్లీ సాయంత్రం బియ్యం పంపిణీ చేయడు ఇలా రాఘవపూర్ గ్రామంలో బియ్యం పంపిణీ జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాలకు నిర్ణయించిన సమయాలు ఒక సంవత్సరంలో ప్రతి నెలలో 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఒక్క రోజులో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు అనే సమయాలు అనుసారంగా బియ్యం పంపిణీ చేయడం లేదని రాఘవపూర్ గ్రామ ప్రజలకు రేషన్ బియ్యం సక్రమంగా సమయానుసారంగా అందేలా చేయవలసిందిగా అంతే కాకుండా రేషన్ డీలర్ ఎండి సాదిక్ అలీ పై తగు చర్యలు తీసుకోవాలని రాఘవపూర్ గ్రామానికి చెందిన బొబ్బిలి సత్యనారాయణ శుక్రవారం రోజు పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి బి.గంగయ్య ను ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదు దరఖాస్తు చేశానని ఒక ప్రకటనలో తెలిపారు.

# స్వర్ణగిరి దేవాలయంలో మంత్రి శ్రీధర్ బాబు పూజలు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మండల పరిధిలో స్వర్ణగిరి దేవాలయంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీధర్ బాబుకు ఆలయ నిర్వాహకులు,అర్చకులు ఘన స్వాగతం పలికారు.ఆలయ ప్రధాన అర్చకులు మంత్రి పుష్పార్చన కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,అధికారులు పాల్గొన్నారు.




# నాగారం నుంచి బాలాజీ నగర్ రోడ్డుకు మహర్దశ

## తీరనున్న వాహనదారుల ఇక్కట్లు

(జనసముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి )నవంబర్ 1: మేడ్చల్ మల్కాజ్గిరి నాగారం నుండి బాలాజీ నగర్ రోడ్డుకు ప్రభుత్వం నాలుగు లైన్ల రోడ్డుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో మార్కింగ్ పనులు ప్రారంభించారు , ఈ రోడ్డుపై దాదాపు రోజుకు కొన్ని వందల వాహనాలు వెళుతూ ఉంటాయి దమ్మైగూడ నుండి నాగారం వైపు రోడ్డు అంతా గుంతలు గుంతలుగా ఉంటుంది సాయంత్రం అయిందంటేవాహనదారు చాలా ఇబ్బంది పడుతుంటారు . మొత్తం జామ్ అయిపోతుంది ఈ రోడ్డు త్వరలో 4 లైన్ల



రోడ్డు అందుబాటులోకి రానుందని వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సమగ్ర కుల గణన సర్వే





జనసముద్రం న్యూస్ జైపూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుల గణన సర్వే లో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు జైపూర్ మండలంలో గ్రామాల వారిగా ప్రతి ఇంటికి సర్వే స్టిక్కర్లను అంటిస్తున్నట్టు150 గృహాలుగా విభజించి ప్రభుత్వం ఒక సర్వే అధికారులు నియమించిందని అలాగే సర్వేలో పాల్గొనే అధికారులు సంబంధిత ప్రొఫార్మాలో కుటుంబ వివరాలు నమోదు చేయాలని ఎంపీ ఓ శ్రీపతి బాపురావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో వెంకటేశ్వర్లుపొనుర్ పంచాయతీ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం భాస్కర్ సర్వే సిబ్బంది పాల్గొన్నారు

# 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలి

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబరు 1 మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని జన్నారం మండల స్పెషల్ ఆఫీసర్ కిషన్ అన్నారు.శుక్రవారం మధ్యాహ్నం జన్నార పట్టణ కేంద్రంలోని ఏ ఆర్ ఎస్ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటు అనేది ఒక ఆయుధం లాంటిది అని అన్నారు.



# ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జనసముద్రంన్యూస్ నవంబర్ 01: డిండి :
ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ కార్యదర్శినూనెవెంకటేశ్వర్లు పాల్గొని జెండా ఎగరవేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసి,ఎన్నో త్యాగాలు చేసి ఎంతో మంది ప్రాణ తరుపున చేస్తే ఏర్పడినటువంటిది ఈ జెండా అని ఆయన గుర్తు చేశారు. 1920 అక్టోబర్ 31న ముంబైలో స్వాతంత్రానికి ముందు ఏర్పడిన మొట్టమొదటి సంఘం ఏఐటియుస్ అని ఆయన గుర్తు చేశారు.కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో పెట్టి కార్మికుల అన్యాయం చేస్తూ వారి పొట్టలు కొడుతున్నారని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటిహామీలనునెరవేర్చాలని,లేదంటేఉద్యమాలకు సిద్ధం కావాలని, కార్మికులంతా ఐక్యమై భవిష్యత్తులో కార్మిక రాజ్యం రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకా చారి,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యనమల్ల నవీన్, వంకేశ్వరం చక్రి,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు లింగమయ్య,ఎలిమినేటి దేవయ్య,రమావత్ జవహర్లాల్, బాలరాజు,మద్దెల పర్వతాలు, భారత,సుజాత,లలిత తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబరు 1 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి కనికరపుఅశోక్, రైతు సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కొండగుర్ల లింగన్న కోరారు. వీరు మాట్లాడుతూ జన్నారం మండలంలో మూడు రోజుల నుండి అకాల వర్షాలతో వరి పంటకు తీవ్ర నష్టం జరిగింది. కొన్నిచోట్ల వరి ధాన్యం తడిసిపోతుందన్నారు. అన్ని గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలనిడిమాండ్ చేశారు.



# పేలుళ్లు ఆతర్వాత జరిగిన పరిణామాలు అన్నింటిపై విచారణ చేపట్టాలి





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ నవంబర్ 1. కరీంనగర్ నగరం వావిలాల పల్లిలో గుండ్ల హనుమాన్ ఆలయం వద్ద జరిగిన పీలులపై విచారణ చేపట్టి ఆ తర్వాత ఫిర్యాదుదారులు సాక్షులు మరియు పక్కనే ఉన్నటువంటి రమాదేవి కుటుంబ సభ్యులపై వారు అనేక రకాలుగా వేధించిన వాటి అన్నింటిపై విచారణ చేపట్టి వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ శ్వేత పత్రం విడుదల చేయాలని ఈరోజు కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో హాజరై బీసీ కమిషన్ ముందు వినతి పత్రం ఇచ్చిన ఎం శ్రీనివాస్ కుమార్.స్పందించిన బీసీ కమిషన్ చర్యలు తీసుకోవాలని సూచించింది.

# సమగ్ర కుల గణన సర్వే

జనసముద్రం న్యూస్ భీమారం:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుండి చేపట్టనున్న సమగ్ర కులగణన సర్వే డోర్ స్టిక్కర్లను భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి గ్రామంలోని ప్రభుత్వ జాబితా ప్రకారం డోర్ స్టిక్కర్లు గురువారం రోజున అంటించారు ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుల గణన సర్వేకు ప్రజల సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram